## ఇక.. విముక్త విశాఖ!






TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

గురువారం జూన్ 6,2024








సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం జూన్ 6,2024పేజీలు :8 వెల :రూ




# మోడీజీ... మళ్లీ మీరే!

ఆదివారమే ప్రమాణ స్వీకారం?

## ఎన్డీయే ప్రతి పక్షనేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

### హాజరైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నితీష్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం ఖాయమైంది. తమ కూటమికి నాయకుడిగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. ఈ నెల 9న మోదీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఉండనుంది. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేకు మెజార్టీ లభించిన నేపథ్యంలో నూతన సర్కారు ఏర్పాటు దిశగా బుధవారం వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. తొలుత మోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర మంత్రివర్గం.. తక్షణం 17వ లోక్‌సభను రద్దు చేయాలని తీర్మానించింది. మోదీ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి ఆ తీర్మాన ప్రతిని అందజేశారు. తనతోపాటు మంత్రిమండలి రాజీనామానూ సమర్పించారు. దీంతో 17వ లోక్‌సభను రద్దు చేసిన రాష్ట్రపతి.. మంత్రిమండలి రాజీనామాకు ఆమోదముద్ర వేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేదాకా పదవుల్లో కొనసాగాలని మోదీ సహా మంత్రులను కోరారు.

**మోదీని ప్రశంసిస్తూ తీర్మానం**
ప్రధాని అధికారిక నివాసంలో సాయంత్రం 4 గంటలకు ఎన్డీయే కూటమి నేతలు మోదీ అధ్యక్షతన సమావేశమయ్యారు. మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన్ను ప్రశంసిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. "గత పదేళ్లలో మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి రంగం అభివృద్ధి చెందడాన్ని 140 కోట్లమంది భారతీయులు చూశారు. దాదాపు 6 దశాబ్దాల అనంతరం దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజార్టీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మోదీ నాయకత్వంలో కలిసికట్టుగా పోటీచేసి గెలిచినందుకు మేమంతా గర్విస్తున్నాం. ఇప్పుడు మేమంతా ఏకాభిప్రాయంతో ఆయన్ను మా నాయకుడిగా ఎన్నుకున్నాం. మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కారు పేదలు, మహిళలు, యువత, రైతులు, పీడిత, వంచిత వర్గాల ప్రజల మిగతా 2 వ పేజీల

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ.... ఆత్మ ప్రభోధానుసారం

# నడుచుకోండి



- -ఆత్మగౌరవాన్ని భాజపాకు తాకట్టు పెట్టిన కేసీఆర్ కుటుంబం
- -'గులాబీ' ఓట్లను కమలదళానికి బదలాయించారు
- -మోదీ గ్యారంటీని ప్రజలు తిరస్కరించారు
- -రాష్ట్రంలో పార్టీ జయాపజయాలకు నాదే బాధ్యత
- -డిసెంబరు 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు
- -సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకున్న భారాస.. లోక్‌సభ ఎన్నికల్లో మూడు శాసనసభ సెగ్మెంట్లలోనే ఆధిక్యం కనబరిచింది. భారాసను అంతర్ధానం చేసి.. భాజపాను గెలిపించేందుకు కేసీఆర్ తమ పార్టీ ఓట్లు బదలాయించారు. భారాస ఎమ్మెల్యేల ఆత్మగౌరవాన్ని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు భాజపాకు తాకట్టు పెట్టి.. ఆ పార్టీతో బేరసారాలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా భారాస శాసనసభ్యులు తమ ఆత్మప్రబోధానుసారం వ్యవహరించాలి" అని పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భారాసకు పార్లమెంటులో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారని, ఇంత దుర్భర పరిస్థితి దాపురించిందంటే.. కేసీఆర్ నాయకత్వాన్ని, ఆయన కుటుంబాన్ని తెలంగాణ సమాజం ఎంతగా తిరస్కరిస్తోందో వారు ఆలోచించాలన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు కడియం సమావేశంలో కావ్య, మల్లు రవి తదితరులతో కలిసి విలేకరుల జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు."మేం అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లోనే మాపై అనేక ఆరోపణలు చేసిన భారాసకు తెలంగాణ ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కుట్రపూరితంగా వ్యవహరించినందుకు ప్రజలు పూర్తిగా తిరస్కరించారు. ఇప్పటికైనా కేసీఆర్ తన వ్యవహార శైలి మార్చుకోవాలి. ప్రతిపక్షంగా సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కుటుంబ స్వార్థం కోసం, పార్టీ మనుగడ కోసం, అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు. మీరు ఆత్మాహుతి దళాలుగా మారి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలనుకుంటే.. రాష్ట్రంలో, కేంద్రంలో చట్టసభల్లో కనుమరుగై కాలగర్భంలో కలిసిపోతారు" అని హెచ్చరించారు.
మిగతా 2 వ పేజీల

# 700 కోట్లలో ఎవరి వాటా ఎంత

**గొర్రెల పథకం కుంభకోణం సొమ్ము పంపకాలపై అనిశా దృష్టి**
**మొహిదుద్దీన్ బ్యాంకు లావాదేవీల పరిశీలన**
**పెద్దల పాత్రను నిగ్గు తేల్చే అవకాశం**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
గొర్రెల సరఫరా పథకం కుంభకోణం విలువను రూ.700 కోట్లుగా గుర్తించిన అవినీతి నిరోధకశాఖ.. దర్యాప్తును ముమ్మరం చేసింది. ఒక ప్రభుత్వ పథకంలో ఇంత భారీ మొత్తం కొల్లగొట్టడం వెనక 'పెద్దల' పాత్ర తప్పనిసరిగా ఉండి ఉంటుందని అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో అనిశా తదుపరి దర్యాప్తునకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పథకానికి అనధికారిక కాంట్రాక్టర్‌గా వ్యవహరించిన లొలొన కంపెనీ నిర్వాహకుడు మొహిదుద్దీన్.. కేసు నమోదైన వెంటనే దుబాయ్‌కు పారిపోయిన విషయం తెలిసిందే. అతడిని తిరిగి రప్పించేందుకు అనిశా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేయించింది. అతడిని విచారిస్తే పెద్దల పాత్రపై కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తోంది. కొట్టేసిన సొమ్మును ఎవరెవరు పంచుకున్నారో తేల్చేందుకు.. అరెస్టయిన నిందితుల, మొహిదుద్దీన్ బ్యాంకు లావాదేవీలపై అనిశా దృష్టిసారించింది. అనుకూలమైన అధికారులను నియమించుకుని.. ఈ కేసులో కామారెడ్డి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డా.రవి, మేడ్చల్ జిల్లా పశువైద్యశాఖ సహాయ సంచాలకుడు డా.ఎం.ఆదిత్య కేశవసాయి, రంగారెడ్డి జిల్లా భూగర్భ జలశాఖ అధికారి పసుల రఘుపతిరెడ్డి, వయోజన విద్యాశాఖ ఉపసంచాలకుడు సంగు గణేశ్, పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు అంజిలప్ప, సహాయ సంచాలకుడు కృష్ణయ్యను గతంలోనే అరెస్ట్ చేశారు. రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్యకు ఎండీగా పనిచేసిన రాంచందర్‌నాయక తోపాటు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఓఎస్డీగా మిగతా 2 వ పేజీల

# కాళేశ్వరం బ్యారేజీలలో సీపేజీ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో దిగువ భాగాన రాఫ్ట్ పునాదుల వద్ద సీపేజీని గుర్తించాం. దానిని అరికట్టడానికి ఇసుక, సిమెంటును వినియోగించి చర్యలు తీసుకోవాలి' అని మరో నిపుణుల కమిటీ సూచించింది. మేడిగడ్డ కుంగిన సంఘటనతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరుపుతున్న న్యాయ కమిషన్‌కు సహాయపడేందుకు గత నెల 22న నీటిపారుదల శాఖ నిపుణుల కమిటీని నియమించింది. వరంగల్ ఎన్.ఐ.టి. ప్రొఫెసర్ రమణమూర్తి, ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ రాజశేఖర్, విశ్రాంత ఎస్ఈ సత్యనారాయణ తదితరులతో కూడిన కమిటీ ఈ నెల 1న బ్యారేజీలను సందర్శించింది. వెంట ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్, కాళేశ్వరం చీఫ్ అనిల్‌కుమార్, కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి



ఈ కమిటీ చేసిన సిఫార్సుల ప్రకారం చర్య తీసుకోవాలని సంబంధిత ఇంజినీర్లకు ఈఎన్సీ సూచించారు. ఇప్పటికే నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్‌డీఎస్ఏ) ఇచ్చిన మధ్యంతర నివేదికలోని సిఫార్సుల ప్రకారం పనులు చేస్తున్నారు. తాజాగా ఈ కమిటీ కొన్ని పనులు సూచిస్తూ వేగంగా చేయాలని పేర్కొనడం మిగతా 2 వ పేజీల

# రహదారుల విషయంలో అశ్రద్ధ వద్దు -మంత్రి కోమటిరెడ్డి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో రహదారులకు మరమ్మతులు చేయకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయని రహదారులు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కొత్త రహదారులు నిర్మించకపోవడంతో ఉన్న వాటిపైనే వాహనాల రద్దీ పెరిగిందని తెలిపారు. వెంటనే పరిస్థితిని చక్కదిద్దాలని అధికారులను ఆదేశించారు. ప్రజల జీవితాలను ప్రభావితం చేసే రహదారుల రహదారుల విషయంలోఅప్రమత్తంగా ఉండాలని సూచించారు. రహదారులను పర్యవేక్షించేందుకు నిరంతర వ్యవస్థను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరవాత రహదారుల పరిస్థితిపై సమీక్షించేందుకు సమయం లేకుండా పోయిందని, వెంటనే లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చిందని, ఇప్పటికైనా రహదారులపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.నగరానికి నాలుగు వైపులా నిర్మిస్తున్న ఆసుపత్రుల నిర్మాణంలో జాప్యం జరగటంపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. మిగతా 2 వ పేజీల



అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
గురువారం జూన్ 6,2024
హైదరాబాద్

# మోడీజీ...మళ్ళీ మీరే

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి



**మోదీని ప్రశంసిస్తూ తీర్మానం**

ప్రధాని అధికారిక నివాసంలో సాయంత్రం 4 గంటలకు ఎన్డీయే కూటమి నేతలు మోదీ అధ్యక్షతన సమావేశమయ్యారు. మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన్ను ప్రశంసిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. "గత పదేళ్లలో మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి రంగం అభివృద్ధి చెందడాన్ని 140 కోట్లమంది భారతీయులు చూశారు. దాదాపు 6 దశాబ్దాల అనంతరం దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజార్టీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మోదీ నాయకత్వంలో కలిసికట్టుగా పోటీచేసి గెలిచినందుకు మేమంతా గర్విస్తున్నాం. ఇప్పుడు మేమంతా ఏకాభిప్రాయంతో ఆయన్ను మా నాయకుడిగా ఎన్నుకున్నాం. మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కారు పేదలు, మహిళలు, యువత, రైతులు, పీడిత, వంచిత వర్గాల ప్రజల సేవకు కంకణబద్ధమై ఉంటుంది. దేశ వారసత్వ వైభవాన్ని సంరక్షిస్తూ సర్వతోముఖాభివృద్ధికి, ప్రతిఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తుంది" అని అందులో పేర్కొన్నారు.

**విచ్చేసిన అతిరథ మహారథులు**

ఎన్డీయే సమావేశంలో భాజపా తరపున పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్ పటేల్, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ కూడా భేటీకి హాజరయ్యారు. మొత్తంగా 16 పార్టీలకు చెందిన 21 మంది కీలక నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

**మోదీకి చంద్రబాబు, నీతీశ్ శుభాకాంక్షలు**

ఎన్డీయే సమావేశం ప్రారంభమైన వెంటనే మోదీకి నడ్డా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, నీతీశ్.. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టబోతున్న మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో దేశం కొత్త శిఖరాలకు చేరుకుందని మిగతా నాయకులంతా కొనియాడారు. జాతి నిర్మాణం కోసం ప్రధానమంత్రి చేస్తున్న కఠోర శ్రమను అభినందించారు. 2047 కల్లా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే విషయంలో మోదీ స్పష్టమైన విధానాన్ని అనుసరిస్తున్నారని, ఆయన నేతృత్వంలో ఆ లక్ష్యాన్ని చేరుకునే ప్రయాణంలో తామూ భాగస్వాములం కావాలనుకుంటున్నామని ముక్తకంఠంతో చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ఠను పెంచడంలో, పేదరిక నిర్మూలనలో మోదీ కృషిని కొనియాడారు. ముమ్ముందు కూడా అదేతరహా సేవకు తామంతా కలిసికట్టుగా మద్దతిస్తామని వాగ్దానం చేశారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమికి సంపూర్ణ మెజార్టీ దక్కడాన్ని మోదీ చరిత్రాత్మకంగా అభివర్ణించారు.

**గోయల్‌కు మద్దతు లేఖల అందజేత**

సమావేశానంతరం ఎన్డీయే పక్షాల నేతలంతా.. మోదీ నాయకత్వానికి మద్దతిస్తున్నట్లు తమ పార్టీల తరపున కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖలు అందజేశారు. ఇందులో భాగంగా చంద్రబాబునాయుడు ఆయన నివాసానికి వెళ్లి సుమారు 30 నిమిషాలపాటు సమావేశమయ్యారు.

**రేపు రాష్ట్రపతి వద్దకు!**

కూటమిపరంగా లాంఛనాలన్నీ పూర్తికావడంతో.. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమివ్వాలని కోరుతూ ఎన్డీయే నేతలంతా శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు అధికారికంగా విజ్ఞప్తి చేయనున్నట్లు సమాచారం. అంతకంటే ముందు– అదే రోజు భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశమై మోదీని తమ నాయకుడిగా ఎన్నుకోనుంది. అనంతరం ఎన్డీయే పక్షాల ఎంపీలు, ఎన్డీయే పక్షాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులంతా సమావేశమై ఆయన నాయకత్వానికి మద్దతు పలుకనున్నారు.

**ఎన్డీయేలో లేకపోతే కలిసి ఎలా పోటీచేస్తాం?: చంద్రబాబు**

తాము ఎన్డీయేతోనే ఉన్నట్లు తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ఎన్డీయే పక్షనేతల సమావేశంలో పాల్గొన్న అనంతరం దిల్లీలో గల్లా జయదేవ్ నివాసానికి ఆయన వచ్చారు. కూటమి భేటీ ఎలా జరిగిందంటూ అక్కడ విలేకర్లు ప్రశ్నించగా.. 'ఫలవంతంగా సాగింది' అని చంద్రబాబు బదులిచ్చారు. 'మీరు ఎన్డీయేలో ఉన్నారా?' అని అడిగినప్పుడు.. "ఎన్డీయేలో లేకపోతే కలిసికట్టుగా ఎలా పోటీ చేస్తాం? రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి పోటీ చేసినప్పుడు మీకెందుకు ఇలాంటి అనుమానాలొస్తున్నాయి" అని ఎదురుప్రశ్న వేశారు.

# భారాస ఎమ్మెల్యేలు ఆత్మప్రబోధానుసారం వ్యవహరించాలి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి



"శాసనసభ ఎన్నికల్లో 64 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని, ఒకచోట మిత్రపక్షమైన సీపీఐని ప్రజలు గెలిపించారు. 39.5 శాతం ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రజా పాలనకు ఆమోదం తెలిపారు. ఆ తర్వాత వంద రోజుల్లో ఆరు గ్యారంటీల్లోని 5 హామీలను అమలు చేసి.. భవిష్యత్ కార్యాచరణను వివరించి.. లోక్‌సభ ఎన్నికల బరిలో దిగాం. ఈ ఎన్నికలు మా వంద రోజుల ప్రజా పాలనకు రెఫరండమని విస్పష్టంగా చెప్పాం. మేమిచ్చిన గ్యారంటీలు, మా పాలన నచ్చితే.. మరింత బలం చేకూర్చేలా తీర్పు ఇవ్వాలని కోరాం. చాలామంది సన్నిహితులు, శ్రేయోభిలాషులు రెఫరండం అనడం సరైంది కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కానీ, ప్రజల పట్ల ఉన్న విశ్వాసం, పార్టీ నాయకులు, కార్యకర్తల పట్ల ఉన్న నమ్మకంతో లోక్‌సభ ఎన్నికలు మా పరిపాలనకు రెఫరండమే అని పునరుద్ఘాటించాను. మా నమ్మకమే ఇప్పుడు నిజమైంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో 8 నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఓట్ల శాతం పెరిగింది. మా పరిపాలన బాగుందని ప్రజలు మెచ్చుకున్నారని ఈ ఫలితాలతో అర్థమవుతోంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలిపించి.. ప్రజలు మాకు మరో ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 3 సీట్లను గెలుచుకోగా.. ఈ ఎన్నికల్లో 8 సీట్లు ఇచ్చి ఆశీర్వదించారు. లోక్‌సభ ఎన్నికల్లో మేం ఆశించిన దానికంటే కొన్ని సీట్లు తక్కువగా వచ్చాయి. ఈ ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివి. ఇప్పటివరకు రోజుకు 18 గంటలు పనిచేశాం. ఇకనుంచి మరో రెండు గంటలు అదనంగా పనిచేస్తాం. రాష్ట్రంలో పార్టీ జయాపజయాలకు పూర్తి బాధ్యత నాదే.

**భాజపా కోసం భారాస ఆత్మబలిదానం**

2019లో భాజపా 4 ఎంపీ సీట్లలో గెలిస్తే.. ఈ ఎన్నికల్లో 8 స్థానాల్లో విజయం సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో 13.90 శాతం ఓట్లు రాగా.. ఈ ఎన్నికల్లో 35 శాతానికి పెంచుకుంది. భాజపాను గెలిపించేందుకు భారాస నాయకులు ఆత్మబలిదానం చేసుకున్నారు. 2001లో తెదేపాకు కేసీఆర్ రాజీనామా చేసి, సిద్దిపేటలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి.. 2023 డిసెంబరు వరకూ సిద్దిపేట శాసనసభ నియోజకవర్గంలో ప్రతిసారీ భారాసకు 25–30 వేల నుంచి 1.20 లక్షల వరకూ మెజారిటీ వచ్చింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో హరీశ్‌రావు తన ఓట్లను పూర్తిగా భాజపాకు బదిలీ చేశారు. సిద్దిపేట సెగ్మెంట్‌లో భారాస అభ్యర్థికి సుమారు 65 వేల ఓట్లు వస్తే.. భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు 63 వేలు వచ్చాయి. ఇక్కడ భారాస 2,500 ఓట్లు మాత్రమే ఎక్కువగా సాధించింది. ఇప్పటివరకూ సిద్దిపేట నియోజకవర్గంపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారాస.. కేసీఆర్, హరీశ్‌రావులు తమ ఓట్లను భాజపాకు బదిలీ చేయించడం ద్వారా బలహీనవర్గాలకు చెందిన అభ్యర్థిని ఓడించారు. భారాస అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారు. సిద్దిపేటలో తక్కువ ఓట్లు రావడం వల్లే మెదక్ లోక్‌సభ స్థానంలో మేం ఓడిపోయాం. అసెంబ్లీ ఎన్నికల్లో 37.5 శాతం ఓట్లు పొందిన భారాస.. ఈ ఎన్నికల్లో 16.5 శాతానికి పడిపోయింది. 21 శాతం భారాస ఓట్లను భాజపాకు బదిలీ చేశారు. తద్వారా 8 లోక్‌సభ స్థానాల్లో భాజపా గెలిచింది. వీటిలో ఏడింటిలో భారాస డిపాజిట్లనూ కోల్పోయింది. ఫీనిక్స్ పక్షిలాగా మళ్లీ పుంజుకుంటామని కేటీఆర్ అంటున్నారు. ఇప్పుడు బూడిదయ్యారు. మళ్లీ పుట్టేదేమీ లేదు. ఇ%ళ04:47, 06/06/2024ఠ వ్రాష్ట్రశీఎష్ఘు%: మోడీజీ...మళ్ళీ మీరే !క బూడిదే మీకు మిగిలింది.

**మోదీ కరిష్మాకు కాలం చెల్లింది**

కేంద్రంలో 2014, 2019లలో తమ విధానం, సిద్ధాంతం, మ్యానిఫెస్టోపై భాజపా నేతలు ఓట్లు అడిగారు. ఈ ఎన్నికల్లో మోదీ గ్యారంటీ పేరుతో ఏక వ్యక్తి నాయకత్వంలో వారు ప్రజల్లోకి వెళ్లారు. దీంతో సీట్ల సంఖ్య 303 నుంచి 240కి పడిపోయింది. మోదీ గ్యారంటీకి వారంటీ అయిపోయిందని, ఆయన కరిష్మాకు కాలం చెల్లిందని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాముడి పేరు మీద ఓట్ల అడిగిన భాజపాకు దేవుడు కూడా గుణపాఠం చెప్పాడు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏకు 42.9 శాతం ఓట్లు వస్తే.. ఇండియా కూటమికి 41.1 శాతం అంటే దాదాపు సమానంగా వచ్చాయి. సీట్లు కూడా పోటాపోటీగా వచ్చాయి. 140 కోట్ల ప్రజల తిరస్కరణకు గురైన మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదు. ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా చేస్తున్న డిమాండ్. విలువలు కలిగిన నాయకుడిగా.. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తిగా.. హుందాగా రాజీనామా చేసి తప్పుకొంటే ఆయనకు గౌరవం ఉంటుంది. మూడోసారీ ప్రధానిగా ఉంటానని, కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉంటానని అంటే.. వారు చెబుతున్న రాజకీయ విలువలు చెప్పడానికి మాత్రమేనని, ఆచరించడానికి కాదని దేశ ప్రజలు విశ్వసించాల్సి వస్తుంది.

**ప్రభుత్వాన్ని కూల్చే కుట్రను కేసీఆర్ చేస్తూనే ఉంటారు**

ప్రభుత్వాన్ని కూల్చే కుట్రను కేసీఆర్ నిరంతరం చేస్తూనే ఉంటారు. ఆయన ఒక రాజకీయ జూదగాడు. కుట్రలు, కుతంత్రాలతో మహారాష్ట్రలో శివసేనను మోదీ చీల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఈ ఎన్నికల్లో ఆయన తీరును అక్కడి ప్రజలు తిరస్కరించారు. ఆ అనుభవం దృష్ట్యా తెలంగాణలో అదే తరహా ప్రయోగం చేస్తారా? లేదా? అన్నది చూడాలి. ప్రపంచంలోనే కేసీఆర్ అత్యంత అవినీతిపరుడని మోదీయే గతంలో ఆరోపించారు. ఆయనతో ఎలా జట్టుకడతారో ప్రజలకు భాజపా నాయకులు వివరించాలి. వీటన్నింటినీ విశ్లేషించడానికి సమయం పడుతుంది.

**డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ**

ప్రతి ఏటా డిసెంబరు 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తాం. అన్ని కార్యాలయాల్లో ఉత్సవాలు జరుగుతాయి. అదే రోజు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది. ఉత్సవాలకు సోనియా గాంధీని పిలవాలనుకుంటున్నాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఏపీలో కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం వస్తే వెళ్తారా అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. "ఏ ప్రభుత్వమైనా కొత్తగా ఏర్పాటవుతున్న సందర్భంగా ఆహ్వానించినప్పుడు హాజరుకావడంపై పార్టీలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటాం. వ్యక్తిగా నేను నిర్ణయం తీసుకోవడానికి ఉండదు. పార్టీ సూచన మేరకే వ్యవహరించాల్సి ఉంటుంది. సిద్ధాంతపరంగా, రాజకీయపరంగా ఇది పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం. ఏపీలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వంతో సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకుంటాం. ఏపీకి ప్రత్యేక హోదా హామీపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం బ్యారేజీలలో సీపేజీ

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి



వెంట ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్, కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఈ కమిటీ చేసిన సిఫార్సుల ప్రకారం చర్య తీసుకోవాలని సంబంధిత ఇంజినీర్లకు ఈఎన్సీ సూచించారు. ఇప్పటికే నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన మధ్యంతర నివేదికలోని సిఫార్సుల ప్రకారం పనులు చేస్తున్నారు. తాజాగా ఈ కమిటీ కొన్ని పనులు సూచిస్తూ వేగంగా చేయాలని పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఆ సూచనల్లో పలు అంశాలు ఇలా ఉన్నాయి.

మూడు బ్యారేజీలలోనూ దిగువ వైపు ఆప్రాన్ దెబ్బతింది. పక్కకు వెళ్లిపోయిన బ్లాక్‌లను వెంటనే అమర్చే పనిని పూర్తిచేసేలా నిర్మాణ సంస్థలకు సూచించాలి.

సీసీ బ్లాక్‌ల కింద రాఫ్ట్ పునాదుల వద్ద సీపేజీ ఉంది. మూడు బ్యారేజీలలోనూ ఈ సమస్య ఉంది. ఇసుక, సిమెంటు కలిపి సీపేజీని అరికట్టాలి.

బ్యారేజీలకు ఎగువన సీకెంట్‌పైల్ పొడవునా సిమెంట్, బెనోటైన్ మిక్స్‌తో గ్రౌటింగ్ చేయాలి. సీకెంట్‌పైల్‌కు మూడు మీటర్ల దూరంలో ఇసుకబెడ్ వద్ద ఈ మిక్సింగ్‌తో గ్రౌటింగ్ చేయాలి.

మేడిగడ్డలో ఏడవ బ్లాక్ వద్ద పడిన బుంగలు పూడ్చే కార్యక్రమం కొనసాగుతోంది. కాంక్రీట్ లేదా ఎపాక్సీ కోటింగ్‌తో బీటలను పూడ్చాలి. రాఫ్ట్ దిగువన ఉన్న స్థలంలోకి నీరు నేరుగా ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం సీకెంట్ పైల్స్, రాఫ్ట్ స్లాబ్ బ్యారేజీ ఎగువన, దిగువన సీల్ చేయాలి.

గేట్లు ఎత్తేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. గేట్లు ఎత్తే మెకానిజాన్ని అన్ని రకాలుగా సిద్ధం చేసుకోవాలి.

మోడల్ స్టడీస్‌కు తగ్గట్లుగా బ్లాక్‌ల వారీగా గేట్ల నిర్వహణకు 'స్కాడా' కార్యక్రమాన్ని రూపొందించు కోవాలి. గౌటింగ్ పని పూర్తయిన వెంటనే బ్యారేజీ రాఫ్ట్ మీద డ్రిల్లింగ్ కోసం వేసిన రంధ్రాలను పూడ్చివేయాలి .అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో పునరుద్ధరణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. వాటి వేగాన్ని పెంచాలి. వర్షాలు వచ్చేలోగా అన్ని పనులు పూర్తి చేయాలి.మోడల్ స్టడీస్‌కు తగ్గట్లుగా బ్యారేజీల ఎగువన, దిగువన నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను తొలగించాలి.

# 700 కోట్లలో ఎవరి వాటా ఎంత

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

గొర్రెల కొనుగోలు మొదలు, డబ్బుల్ని సరఫరాదారుల ఖాతాల్లో కాకుండా మొహిదుద్దీన్ బినామీల ఖాతాల్లో పడేలా రికార్డుల్ని తారుమారు చేయడంలో ఈ అధికారులు కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. ఒక్కో యూనిట్‌లో మొహిదుద్దీన్ ముఠా సుమారు రూ.33 వేల వరకు కొట్టేసినట్లు బహిర్గతమైంది. చాలా యూనిట్లను సరఫరా చేయకుండానే మొత్తం నిధుల్ని స్వాహా చేసినట్లు తేలింది. ఈ క్రమంలో పలువురికి రూ.కోట్లలో వాటాలు ముట్టాయి. ప్రభుత్వ నిధులను తొలుత మొహిదుద్దీన్ బినామీల ఖాతాలకు మళ్లించినట్లు వెల్లడి కావడంతో అనిశా అధికారులు వాటిని విశ్లేషించడం ద్వారా కీలక సమాచారం రాబట్టారు.

# డిక్లరేషన్ ఫారంను అందుకున్న ప్ర త్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట
ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్దనుండి ఎమ్మెల్యేగా ఎన్నికైనట్టు డిక్లరేషన్ ఫారం ను అందుకుంటున్న ప్రత్తిపాటి పుల్లారావులి

## భారీ మెజార్టీ తో ఎమ్మెల్యేగా గెలుపొందిన పత్తిపాటి పుల్లారావు కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అమర్

అక్షర విజేత చిలకలూరిపేట
ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రతిపాటి పుల్లారావుకు శు భాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ అమర్..



# డిక్లరేషన్ ఫారంను అందుకున్న లావు శ్రీకృష్ణదేవ రాయులు



అక్షర విజేత నర్సరావుపేట
నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గా గెలుపొందిన లావు శ్రీకృష్ణ దేవరాయులుకి.. డిక్లరేషన్ ఫారాన్ని అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ కేష్ బి లాత్కర్ మరియు ఎన్నికల పరిశీలకులు..!!లి

# గురు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల పట్టణం లో రాజువీధి చెందిన గురునాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ మురళి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, షుకర్, అంగడి బసవరాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# గతంలో ప్రత్తిపాటి పుల్లారావు తెచ్చిన ప్రాజెక్టులన్ని ఇప్పుడు ఆయనే పూర్తి చేయాలి



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట నియోజకవర్గంలో 33 వేల భారీ మెజార్టీతో గెలిచిన ప్రతిపాటి పుల్లారావు కు అనేక సమస్యలు స్వాగతం ఇస్తున్నాయి. గతంలో ప్రతిపాటి పుల్లారావు అభివృద్ధి చేసిన కొండవీడు, పోతవరం గ్రామంలో ముస్లిం మైనార్టీలలో ఏర్పాటుచేసిన ఆటోనగర్, 52 ఎకరాల్లో సుమారు 4500 మందికి పూర్తిచేసిన టీడ్కో ఇల్లు, కేంద్రీయ స్కూలు, బైపాస్ రోడ్డు ఎడ్లపాడు మండలంలో ఏర్పాటు చేయాలనుకున్న పలు ప్రాజెక్టులు మరలా పత్తిపాటి పుల్లారావుతోనే అభివృద్ధి చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. గతంలో పత్తిపాటి పుల్లారావు తీసుకొచ్చిన ప్రాజెక్టులు ఏమి పూర్తికాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండటంతో మరలా ఆయన తీసుకొచ్చిన ప్రాజెక్టులన్ని పూర్తిగా అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి అనే మాట ఈ ఐదు సంవత్సరాల్లో జరగలేదని అనేకమంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# ప్రత్తిపాటి విజయంలో ఆయన కుటుంబానిది కీలక పాత్ర.... లోకల్ నాయకుడిని ఆదరించిన చిలకలూరిపేట ఓటర్లు







అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నడుగులేనంత మెజార్టీని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు టిడిపి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు కట్టబెట్టి ఎమ్మెల్యేగా గెలిపించారు. అయితే పత్తిపాటి పుల్లారావు స్థానిక నాయకుడిగా ఉన్నారు. కావటి మనోహర్ నాయుడు నాన్ లోకల్ అభ్యర్థిగా బరిలో దిగారు. చిలకలూరిపేట ప్రజలు ఎప్పుడు స్థానిక నాయకుడినే ఎన్నుకుంటారు. ఈసారి కూడా చిలకలూరిపేట ప్రజలు లోకల్ అభ్యర్థి అయిన ప్రత్తిపాటి పుల్లారావుకు బ్రహ్మరథం పట్టారు. పత్తిపాటి పుల్లారావు గెలుపులో ఆయన సతీమణి పత్తిపాటి వెంకట కుమారి, ఆయన కుమారుడు పత్తిపాటి శరత్, కుమార్తె స్వాతి కూడా భాగమనే చెప్పాలి. మండుటెండను సైతం లెక్కచేయకుండా వీరు తనదైన శైలిలో చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టనున్న సూపర్ ఫిక్స్ పథకాలను ప్రచారం చేసి లోకల్ నాయకుడైన ప్రతిపాటీ పుల్లారావు కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఒకానొక సమయంలో పత్తిపాటి వెంకట కుమారి కన్నీటి పర్యంతమై ఓట్లు అడిగారు. దీంతో మహిళలు సైతం పత్తిపాటి పుల్లారావుకు ఎక్కువ శాతం ఓట్లేసి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా పత్తిపాటి పుల్లారావు లోకల్ నాయకుడుగా ఉండటం, స్థానికులకు అందుబాటులో ఉండటం, గత ఐదు సంవత్సరాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేయటం అదే అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం విస్మరించడం మరలా తన భుజస్కందాలపై ఆగిపోయిన అభివృద్ధి పనులు చేయాలని మీడియాకు ప్రత్తిపాటి వివరించడం ఇవన్నీ పత్తిపాటి పుల్లారావుకు అనుకూలంగా లాభించి చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు ప్రతిపాటి పుల్లారావుకు ఓట్లు వేసినట్లు చెప్పవచ్చు.

# ప్రత్తిపాటి విజయోత్సవ సందర్భంగా పేదలకు అన్నదానం.



అక్షర విజేత చిలకలూరిపేట
సార్వత్రిక ఎన్నికల్లో చిలకలూరిపేట చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో శాసనసభ్యుడిగా ఎన్నికైన ప్రత్తిపాటి పుల్లారావు విజయోత్సవం సందర్భంగా ఆయన అభిమానులు మరియు నాయకులు తిరుమల శెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమల శెట్టి గణేష్ పూసల కోటేశ్వరరావు కీర్తి రవి కొమ్మినేని హరిబాబు లు స్థానిక చీరాల రోడ్డులో గల బాపూజీ వృద్ధాశ్రమంలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాటి విజయం చిలకలూరిపేట ప్రజల విజయం అని భవిష్యత్తులో ఆయన ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే





అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించడం జరిగింది.
ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ......
తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడం జరిగింది. కెసిఆర్ నాయకత్వంలో గద్వాల జిల్లాలో మెడికల్ కాలేజీ మంజూరు చేసుకోవడం జరిగింది. దాదాపుగా మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగింది. త్వరలోనే అన్ని రంగులతో అన్ని పరికరాలతో ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి త్వరలో మెడికల్ కాలేజీ ఆసుపత్రిను ప్రారంభం చేసుకుని విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సంవత్సరం మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు త్వరలోనే ప్రారంభం రావడం జరుగుతుంది అదేవిధంగా తరగతిలో కూడా ప్రారంభించి మెడికల్ విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా మెడికల్ కాలేజీలో సౌకర్యాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా మా వంతు కృషిచేసి ప్రభుత్వ సహకారంతో కూడా అన్ని విధాలుగా మెడికల్ కాలేజ్ కి నా వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, జి.వేణుగోపాల్ , ఎంపీపీ విజయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంగడి బసవరాజ్, మహబూబ్, నవీన్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మధు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని గ్రామపంచాయతీ వర్కర్ మృతి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ కలాం గ్రామానికి చెందిన గైని సాయిలు రాంపూర్ కలం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేసేవాడు ఆయన శుక్రవారం రోజున సమీప బంధువులైన వారి పండుగ కోసం వచ్చేది మైసమ్మ వద్దకు వెళ్లి పండుగల పాల్గొని తిరుగు ప్రయాణంలో వస్తూ ఉండగా బాన్సువాడ మండలం సోమేశ్వర్ గ్రామంలో గుర్తుతెలియని వాహనం ఈ కొనడంతో కొమ్ముల్లోకి వెళ్లిపోయాడు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆయనను నిజామాబాద్ హాస్పిటల్ కి తరలించారు ఆయన ఆరోగ్య పరిస్థితి క్రిటికల్ గా ఉండడంతో నిజామాబాద్ నుండి హైదరాబాద్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు రెండు రోజులు అక్కడ ట్రీట్మెంట్ నడుస్తుండగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు ఈ విషయాన్ని తెలుసుకున్న రాంపూర్ కలాం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి హుటాహుటిన హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి వెళ్లి శవాన్ని తీసుకొని వచ్చారు అయినా భౌతిక్ గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వాళ్ళ కుటుంబ సభ్యులకు హామీఇచ్చారు వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు సాయిలు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు సాయిలు కు ఒక కొడుకు ఒక కూతురు కలదు సాయిలు భార్యకు గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ కింద తీసుకుంటామని ధైర్యం చెప్పారు అయినా ఆత్మకు శాంతి కలగాలని వారు ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో జిపిఆర్ న్యూస్ చానల్స్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ హితం కోసం అందరూ పాటుపడాలి

### ఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం






అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రైల్వే సీఐ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆర్ పి ఎఫ్ ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆర్ పి ఎఫ్ కార్యాలయం,,రైల్వే హాస్పిటల్ పరిసరాల్లో మామిడి, పనస, నేరేడు, మునగ, సీతఫల తదితర పండ్ల చెట్లను నాటడం జరిగింది.పర్యావరణ హితం కోసం అందరూ పాటుపడాలని ప్రయాణికులకు అవగాహన కలిగించడంతో పాటు, వారి చేత ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే డాక్టర్ అనుష, సోమన్ లాల్ హెల్త్ ఇన్స్పెక్టర్ తదితరు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట:వేసవి విజ్ఞాన శిబిరాలతో విద్యార్థులు నైపుణ్యాలకు పదును పెరుగుతుందని చిలకలూరిపేట శాఖా గ్రంథాలయ అధికారి నాగూర్ వలి అన్నారు. గ్రంథాలయంలో విజ్ఞాన శిబిరాల్లో భాగంగా.. బుధవారం పుస్తక పఠనం కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు.

## రైతు బీమా 5 లక్ష రూపాయలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ పరిధిలోని మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన రైతు టీ నాగేష్ మరణించారు వారి కుటుంబ సభ్యులకు భార్య పద్మమ్మ ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా 5 లక్షలు రూపాయలులిచెక్కును అందజేశారు.ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి వేణుగోపాల, కౌన్సిలర్ మురళి, మాజీ మండల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి వేణుగోపాల, కౌన్సిలర్ మురళి, మాజీ మండల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఓట్లు డబ్బులు బిఆర్ఎస్ పార్టీవి గెలుపు మాత్రం బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ది: మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

**-ఎంపీ ఎన్నికల్లో మద్యం, ధన ప్రభావం చూపిచి గెలిచారు కానీ నైతికంగా కాంగ్రెస్ దే గెలుపు**

**-కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోవద్దు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం: కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమిపాలైన నైతికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలిచాడని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. నర్సాపూర్ లోని ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు, రాత్రింబవళ్లు కష్టపడి కృషి చేశారని వారందరికీ నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మెదక్ పార్లమెంట్ స్వర్గీయ ఇందిరాగాంధీ, నందిఎల్లయ్య, సర్వేసత్యనారాయణ, లాంటి మేధావులు ఎన్నికైన జిల్లా ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలను రాబట్టడానికి చాలా కృషి చేసిందని, కానీ డబ్బు, మద్యం ప్రభావంతో బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ను పార్టీనిలువరించడానికి ప్రయత్నం చేశారని ఆయన అన్నారు.
అనంతరం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ త్రిబుల్ షూటర్ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్కడ కాలు పెడితే అక్కడ విజయం అని టిఆర్ఎస్ పార్టీలో ఒక వినికిడి మరి కాలకు గజ్జలు కట్టుకొని మెదక్ పార్లమెంటు నియోజకవర్గం లో తిరిగిన హరీష్ రావు వెంకట్రామిరెడ్డిని గెలిపించాలేదేమి అని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రశ్నించారు. అయితే బిజెపి, బిఆర్ఎస్ పార్టీల లోపాయి కారి ఒప్పందం వల్ల మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి బలైయ్యాడు అనేది నగ్నసత్యమని ఆయన అన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఎన్ని ఎత్తుగడలేసిన నర్సాపూర్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్దే ప్రథమ స్థానమని ఆయన అన్నారు. వచ్చే ఆరు నెలలు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని ఈ ఎన్నికలను చూసి బెంగపడవలసిన అవసరం లేదని ఆయన పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో నైతికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపేనని, బిజెపి గెలుపు కోసం టిఆర్ఎస్ పార్టీ డబ్బులు, మద్యం పంపిణీ చేసి బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు కోసం శాయశక్తుల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేశారని, ఇకనైనా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు టిఆర్ఎస్ పుట్టి మునగక ముందే మీ జాగ్రత్తలో మీరు ( టిఆర్ఎస్) కార్యకర్తలు మేలుకోవాలని ఉండాలని,ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మండలం పార్టీ అధ్యక్షుడు మల్లేశం, నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, కౌడిపల్లి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంఎ అకిం, అజిస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు



అక్షర విజేత సిద్దిపేట
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై పరీక్షల అబ్జర్వర్లు మరియు చీఫ్ సూపరింటెండెంట్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో 21 కేంద్రాలలో జరగనుందని ఈ పరీక్షలో 8223 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. పరీక్ష నిర్వహణకు ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను నిర్వహించడం జరిగిందని ప్రతి పరీక్ష కేంద్రంలో టీజీపీఎస్సీ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల సౌకర్యం త్రాగునీరు, మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ దరితర సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా టీజీపీఎస్సీ ఆదేశాల ప్రకారం పరీక్ష నిర్వహణ రోజు నిర్ణీత సమయంలోనే పరీక్ష నిర్వహించాలని పరీక్ష పూర్తయ్య వరకు పరీక్ష కేంద్రాల నుండి ఎవరికి బయటకు పంపడానికి వీలులేదని అన్నారు. పరీక్ష ముందు అభ్యర్థులను పరీక్ష కేంద్రం మెయిన్ గేటు వద్ద తనిఖీలు చేయాలని, పరీక్ష హాల్లోకి వెళ్లేటప్పుడు మరొకసారి తనిఖీ చేయాలని అన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకురాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో లేకపోయినా, పేరు తప్పు పడిన అభ్యర్థుల నుండి అఫిడవిట్ ని తీసుకోవాలని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఓఎంఆర్ షీట్లో వారి వివరాలను సరిగా రాశారో లేదో ఇన్విజిలేటర్ల ద్వారా చెక్ చేయించాలని అన్నారు. అంద దివ్యాంగ అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు సహాయకులుగా ఇంటర్మీడియట్ లేదా ఆ లోపు చదివిన వారికి మాత్రమే అవకాశం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, ఇందూరు కళాశాల ప్రిన్సిపాల్ విపి రాజు, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల:నిరుపేద విద్యార్థి కి ఆర్థిక సాయం అందజేసిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే బండ్ల.





అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని మద్దెల బండ చిన్న తాండ గ్రామానికి చెందిన సంతోష్ నాయక్ ఎంబీబీఎస్ వైద్య చదువు కోసం ఆర్థిక సహాయం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్య రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి , విక్రమ్ సింహారెడ్డి 10,000చొప్పున మొత్తం 70 వేల రూపాయలు విద్యార్థి సంతోష్ నాయక్ కు ఆర్థిక సాయం అందజేసి మంచిగా చదువుకొని మీ గ్రామానికి, తల్లిదండ్రులకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషిచేసి భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.
నా చదువు కోసం ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కి ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు.

## జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గైని భారతి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ షెట్కర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి మాట్లాడుతూ జుక్కల్ బాన్సువాడ కామారెడ్డి జహీరాబాద్ ఎల్లారెడ్డి ఆందోల్ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్




అక్షర విజేత సిద్దిపేట
ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ క్యాంప్ కార్యాలయ ఆవరణలోని మైదానంలో వారి తల్లి కిరణ్ అగ్రవాల్ తో కలిసి మొక్కను నాటారు. పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత. పర్యావరణ ప్రేమికులు ప్రతి ఓక్కరు మొక్కను నాటి పర్యవరణాన్ని రక్షించుకుందాం అని పిలుపునిచ్చారు.



## మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం






అక్షర విజేత సిద్దిపేట
జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మొదటగా కోమటి చెరువు వద్ద గల రూబీ నెక్లెస్ రోడ్ వద్ద మార్నింగ్ వాకింగ్ చేసే పుర ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో కొన్ని రకాల కూరగాయల మొక్కలను డాక్టర్ స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది అలాగే అక్కడ పనిచేసే పారిశుద్ధ సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది.రెండవది సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ నుండి స్వచ్ఛ బడి వరకు మున్సిపల్ సిబ్బందితో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ చేయడం జరిగింది.మూడవది స్వచ్ఛ బడిలో పర్యావరణానికి సంబంధించిన డాక్యుమెంటరీని మున్సిపల్ సిబ్బంది అందరికీ ప్రదర్శించడం జరిగింది. నాలుగవది ఓల్డ్ బస్టాండ్ వద్ద స్కూల్ పిల్లలతో నృత్య ప్రదర్శన ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ స్కూల్ పిల్లలు మరియు స్కూల్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.ఐదవది సిద్దిపేట జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి మున్సిపల్ కమిషనర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

**నిబంధనలు పాటించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి**

**మద్యం సేవించి వాహనాలు నడపవద్దు**

**ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి**

**గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి**




అక్షర విజేత గజ్వేల్ :-
బుధవారం గజ్వేల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో వాహనదారులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని, మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద, మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి కైనా దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం చాలా కష్టమవుతుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.

## ఐదేళ్ల అరాచకంపై జగన్ చెంప చెల్లుమనిపించేలా ప్రజా తీర్పు: ప్రత్తిపాటి

## కుటుంబసభ్యులతో గెలుపు సంబరాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్ల అరాచకంపై చెంప చెల్లుమనిపించేలా ప్రజలు తీర్పునిచ్చారని హర్షం వ్యక్తం చేశారు మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. చేసిందంతా చేసి ఇప్పుడు ఆ దేవుడికే తెలియాలంటున్న జగన్ నటనలో అపరిచితుడుని మించి పోతున్నారనీ ఎద్దేవా చేశారు. వైకాపా ఓటమికి కర్త, కర్మ, క్రియ అన్నీ ముమ్మాటికీ సీఎం జగనే అన్న ప్రత్తిపాటి సొంత జిల్లాలోనే వైకాపా కుదేలవడం ప్రజల తిరస్కారానికి త్కారణమన్నారు. అందుకే సీఎం జగన్ రెడ్డి ఓటమి ఒప్పుకోలు ప్రకటనలోనూ నిజాయతీ కనిపించండ లేదని ఎద్దేవా చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని స్థానాలు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు గెలుచుకోవడంతో పాటు పల్నాడు జిల్లాలో మంచి మెజార్టీతో ప్రత్తిపాటి పుల్లారావు గెలుపొందడంతో శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బుధవారం తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం ఎంతో ప్రత్యేకమైందని, ఎన్నికలకు ఆరు నెలల ముందే తన గెలుపు ఖాయమైందన్నారు. ఆధిక్యం ఎంత వస్తుందనే ముందు నుంచి ఆలోచించామన్నారు. ఇప్పుడు అది కూడా తేలిపోయిందని 33 వేలకుపైగా మెజార్టీ అందించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలుపుకుంటున్నా అన్నారు ప్రత్తిపాటి. ఫలితాల అనంతరం అవ్వాతాతలు, అక్కాచెల్లెళ్లు, అన్నాతమ్ముళ్ల ప్రేమలు ఏమై పోయాయో అంటూ దొంగనాటకాలు ఆడుతున్న జగన్‌కు నిజం గా ప్రజలకు ఎందుకు నేలకేసి కొట్టారో అర్థం కానంత అమాయకుడా అని ప్రశ్నించారు. చెడుపై ఎప్పటికీ మంచిదే విజయమని ప్రజలు మరోసారి నిరూపించారనన్న ఆయన మోదీ, చంద్రబా బు బాబు, పవన్ జట్టు రాష్ట్రంలో సూపర్‌హిట్టు అవుతుందని తాము మొదట్నుంచీ చెబుతున్నా మన్నారు. ఇక ఇప్పుడు ప్రజలు కోరుకున్న మార్పును అందించడమే మా ముందున్న కర్తవ్యమన్నారు. పల్నాడు కొంతకాలంగా కూటమికి నెలకొన్న అనుకూల వాతావరణంతో పాటు 30 ఏళ్లుగా నియోజకవర్గంతో ఉన్న అనుబంధం తనను గెలుపుబాటలో నడిపించిందన్నారు. ఈ అపూర్వ విజయాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటానని.. వారికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

## గజ్వేల్ కిరాణా షాపులో తనిఖీలు

**1,20,000/- వేల రూపాయల విలువ గల గుట్కాలు అంబర్, బ్లూబుల్, ఎడి, బ్లాక్ సిగరెట్స్ స్వాధీనం**





అక్షర విజేత గజ్వేల్:-
ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, ఎడి, బ్లాక్ సిగరెట్స్ విలువ 1,20,000/- వేలరూపాయలు గలవి చాకచక్యంగా పట్టుకున్న సిద్దిపేట టాస్కోఫోర్స్ %ఠ% గజ్వేల్ పోలీసులు నిందితుని వివరాలు గర్గ్ సచిన్ అగర్వాల్ తండ్రి జయప్రకాష్ అగర్వాల్, ప్రస్తుత నివాసం గజ్వేల్. ఇమ్మడి రవికుమార్ తండ్రి సత్యనారాయణ, నివాసం గజ్వేల్ పట్టణం.బుధవారం గజ్వేల్ పట్టణంలో పై నిందితులిద్దరూ వారి యొక్క హెూల్ సేల్ కిరాణా షాపులలో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు మరియు బ్లాక్ సిగరెట్స్ అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది గజ్వేల్ పోలీసులు కలసి కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, మరియు గుట్కా ప్యాకెట్లు బ్లాక్ సిగరెట్స్ మొత్తం విలువ 1,20,000/- వేల రూపాయల విలువ గలవి స్వాధీనం చేసుకున్నారు.పై నిందితుల పై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించాడు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## " మొక్కలు పెంచండి‌ ‌ భావితరాలకు నీడనివ్వండి

## ఎన్. సి. సి అధికారి గుండెల్లి రాజయ్య




అక్షర విజేత న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి..
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగాపదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కాల్నల్ అజయ్ నందన్ కందూరి మరియు పరిపాలన అధికారి లెఫ్టనే%శీ%ట్ కల్నల్ రవి సొనరే ఆదేశానుసారం ఎన్ .సి.సి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఎన్.సి.సి విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. కుమారస్వామి మాట్లాడుతూ " ఓన్లీ వన్ ఎర్త్ (ఒకే ఒక్క భూమి) "అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ,జూన్, 5న జరుపుకుంటాం.
గాలి, నీరు ,నింగి, నిప్పు ,నేలల వల్లనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని. వీటిలో ఏ ఒక్కటి లోపించిన మానవుడి జీవనం అస్తవ్యస్తం అవుతుంది. భూమిపై వనరులు సక్రమంగానే ఉన్నవి , అయితే మానవుల యొక్క స్వార్థ, రాజకీయాల, అనాలోచిత ,నిర్ణయాల వల్ల విచ్చలవిడిగా వినియోగిస్తున్న క్లోరో -ఫ్లోరో కర్బన రసాయనాల వల్ల ,ప్లాస్టిక్ వల్ల మరియు అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్య దాహం వల్ల పంచభూతాలను కాలుష్యకారకంగా మారుస్తున్నాయి .ఉపరితల వనరులతో పాటుగా భూగర్భ జలాలు, ఖనిజ సంపద విచక్షణ రహిత వాడకం వల్ల రానున్న రోజుల్లో అన్ని విధాల కాలుష్యం పెరిగి సహజ వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కనబడుతున్నాయి. అందువల్ల ప్రతి ఎన్. సి.సి విద్యార్థి , మొక్కలు పెంచి,ప్లాస్టిక్,వాటి ఉత్పత్తులు నివారించిపర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగస్తులు కావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఽ .సదానందం , కే రవి ప్రసాద్ ,కార్యదర్శి సుజాత, సీనియర్ రాజాక్, ఆదిత్య, గ్రామ పెద్దలు ,నరహరి వెంకటరెడ్డి, లక్మరెడ్డి,సంజీవరెడ్డి,గ్రామ యువకులు మరియు ఎన్.సి.సి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షుడు ముద్దం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పుట్టినరోజు వేడుకలు



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్స్ కొట్టా అశోక్ మానస గంగయ్య గౌడ్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుర్రం రమేష్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కాడారి శంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప సీనియర్ నాయకులు మావురము రాములు చీకటి కుమారస్వామి నిజణపురం చందు కల్లెపల్లి ప్రేమ్ కుమార్ యామ తిరుపతి, ప్రసాద్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు జహంగీర్, సోషల్ మీడియా కల్యాణపు, శ్రీనివాస్ కరుణాకర్ పిట్టల వెంకటేష్ కొత్తూరు మహేష్ శ్రీనివాస్ సత్తు శ్రీనివాస్ మునగాల రాజేందర్ ఆకుల సురేష్ హనుమంత రెడ్డి, చిల్ల శంకర్ నూనె చందు మా ఊరికి తిరుపతిరెడ్డి గంగరాజు భరత్ రెడ్డి పాల్గొన్నారు








## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం







అక్షర విజేత సిద్దిపేట

ప్రపంచ పర్యావరణ దినోత్సవం' కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయతీలో ఉపాది కూలీలకు మరియు కలిగే అనర్ధాలను వివరించి, సహాయక సంఘాల సభ్యులకు, స్వయం ప్లాస్టిక్ వాడకము వలన , ఒకప్పటి మన సంసృతిలో భాగమైన విస్తారి ఆకులు ఇవే సహజ సిద్ధముగా ప్రకృతి ద్వారా లబించే విస్తారాకుల వాడకము ద్వారా కలిగే ప్రయోజనాలు గురించి అవగాహణ కల్పించడం జరిగినది. అందులో భాగంగా బుధవారం రోజు సుమారుగా 26000 విస్తారాకులు ఉపాది కూలీల ద్వారా తయారు చేసి వారికే ఇవ్వడం జరిగినది. అలాగే గ్రామాల్లో, ప్లాస్టిక్ ప్రత్యామ్నయ వస్తువులు అనగా, స్టీల్ బ్యాంకు మరియు బట్ట సంచుల వినియోగం పైన ప్రజల్లో అవగహన కలిపించడం జరిగింది, అలాగే జిల్లాలోని అన్ని గ్రామల్లో, ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది సుమారుగా జిల్లా లో అన్నీ గ్రామ లలో 60,000 వేల మొక్కలను నాటే కార్యక్రము చేయడం జరిగింది, ఇందులో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, పంచాయతి అధికారి దేవకీదేవి, జిల్లా వెనకబడిన శాఖా తరగతుల అధికారి సరోజ మరియు జిల్లా అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సిద్ధిపేట మండలం అదికారులు, సేర్ప్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం మొక్కలు నాటిన కాంగ్రెస్ యువ నాయకుడు సిరిగిరి శంకర్

అక్షర విజేత / పెంట్లవెల్లి



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, గోపాలపురం గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి మొక్కలు నాటారు,కాంగ్రెస్ యువ నాయకుడు సిరిగిరి శంకర్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతని కాలుష్యాన్ని అరికట్టేందుకు అంతా మొక్కలు నాటాలని చాలామంది రైతులు అధిక దిగుబడి కోసం రసాయన ఎరువులు హానికరమైన పురుగుల మందులు మోతాదుకు మించి వినియోగిస్తున్నారు దానివల్ల భూమి కలుషితమవుతుంది మరోవైపు అడవులను పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తున్నారు,అని ప్రకృతి ప్రసాదించే స్వచ్ఛమైన గాలి నీరు పండ్లు మూలికలు వంటి అడవి ఉత్పత్తులు ఫోను ఫోను భవితరాలకు అందకుండా పోతున్నాయి, రోజు రోజుకు మారుతున్న పర్యావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కత్తిరించడం, మొక్కలు నాటకపోవడం,ప్లాస్టిక్ వాడడం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంటుంది,ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోవడంతో మరణాల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు.తెలంగాణ లో ప్రతి బిడ్డా ఈ రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించుకొని కలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రెటరీ, స్వర్ణలత, లోకం గౌడ్, మాజీ సర్పంచ్ కురుమయ్య యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ చింతలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు,

# దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ అభివృద్ధి మాత్రం శూన్యం

**-ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదాన్ని నిజం చేసిన భారతదేశ ఓటర్లు**

**-కాంగ్రెస్ పార్టీ ధన బలం చూపించి బిజెపి కార్యకర్తలను భయపెట్టిన విజయం రఘునందన్ రావు దే: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ యాదవ్**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

భారతదేశాన్ని దశబ్దలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్ర గొల్ల మురళీధర్ యాదవ్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాటు పాలించి భారత దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో కూడా మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే ఉన్నదని టిఆర్ఎస్ కానీ కాంగ్రెస్ కానీ చేసింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపులో పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, ప్రతి ఒక్కరూ ఎలాంటి లావాదేవీలు ఆశించకుండా స్వచ్ఛందంగా పార్టీ కోసం, బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం నిరంతరం శ్రమించిన ప్రతి కార్యకర్తకు నాయకునికి పేరుపేరునా ధన్యవాదాలు అని ఆయన తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల్లో మెజార్టీ తక్కువ వచ్చిన ఎంపీ ఎన్నికల్లో మాత్రం బిజెపికి సముచితమైన స్థానం లభించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలు మాత్రం డబ్బు, మద్యం, అధికార బలం చూపి బిజెపి ఎంపీ అభ్యర్థినీ ఎక్కడికక్కడ పార్టీ నాయకులును, కార్యకర్తల పైన దౌర్జన్యం చూపించరని, అయిన కూడా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదు పైన 49,000 పైన మెజార్టీతో గెలుపొందడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుచ్చేసి యాదవ్, మెదక్ జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ గౌడ్, అసెంబ్లీ కోకన్వీనర్ సతీష్ యాదవ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండలాధ్యక్షుడు నాగేష్, పార్టీ మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్, శివంపేట్ మండల అధ్యక్షుడు రవి, హత్నూర మండల పార్టీ కార్యదర్శి తోటరాజు,శ్రీకాంత్ గౌడ్, పార్టీ నాయకులు రామ్ రెడ్డి, శివ, సుదర్శన్, నగేష్, కొలని రవి, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జిల్లాల్లో ఎన్డీఏ ఏకపక్ష విజయం....

అక్షరవిజేతభీమవరం:







ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విజయం సాధించిన శాసనసభ అభ్యర్థులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును టిడిపి ఉమ్మడి గోదావరి జిల్లా అధ్యక్షురాలు పోలిట్ బ్యూరో రాష్ట్ర సభ్యులు తోట సీతారామలక్ష్మి నరసాపురం,ఏలూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు గన్ని వీరాంజనేయులు ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ అధ్యక్షురాలు టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ,అచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నూజివీడు ఎమ్మెల్యే గొలుసు పార్థసారథి తాడేపల్లిగూడెం టిడిపి ఇన్చార్జ్ వలవల మల్లికార్జునరావు చంద్రబాబును కలిసినవారిలో ఉన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాలో ఏకపక్షంగా అఖండ మెజార్టీని అందజేసిన ప్రజలకు టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ ఒక్క ఓటు వృధా కాకుండా ఎన్ డి ఏ కూటమికి ఓటువేసి అఖండ మెజార్టీని ఇచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గెలిచిన వారంతా వర్గవిభేదాలు వివాదాలకు తావు లేకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కుటమి ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

## ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను...

**ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేస్తాను....**

**నరసాపురం పార్లమెంట్ ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ.....**

అక్షరవిజేత,భీమవరం:



నరసాపురం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సార్వత్రిక ఎన్నికలలో ఘనవిజయం సాదించినా సందర్బంగా భీమవరం లో నేడు విలేఖరుల సమావేశం ఏర్పటు చెయ్యడం జరిగింది. అనంతరం నర సాపురం పార్లమెంట్ ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భీమవరం లో నా మిత్రులు పూర్వం నుండి నాకు సహకారం అందించారు. అందులో నా మిత్రులు అనేక మంది పాత్రికేయులు వుండటం నా అదృష్టం. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేస్తాను. నాకు నరసాపురం పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల మెజారిటీ తో గెలిపించిన ప్రజలకు రుణపడివుంటాను. ఏడు నియోజకవర్గాల్లోనూ కూటమి అభ్యర్థులు నాకు పూర్తి సహకారం అందించారు. రాబోవు రోజులలో కలిసి కట్టుగా జిల్లా అభివృద్ధికి పాటుపడతాను. అనేక విమర్శకు ఎదురొడ్డి నాకు వెన్నంటి నడిపించిన అనేక మంది మహానుభావులకు నా కృతజ్ఞతలు.జిల్లా అధ్యక్షులు గా 9 సంవత్సరాలు పని చేసిన అనుభవం నేడు నా పదవికి వన్నె తెస్తుంది. నా గెలుపుకు పాముఖ పాత్ర పోషించిన వారికి నా ధన్యవాదాలు అన్నారు.కేంద్రంలో నా కున్న పరిచయాలను నియేజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. ఒక సామాన్య కార్యకర్త ప్రజలకు పని చేసి చూపితే ఎలా ఉంటది రాబోవు రోజులలో చూపెడతా అన్నారు.రాబోవు రోజులలో సామాన్యకార్యకర్త ను రాజకీయనాయకులుగా చేసి చూపి రాజకీయాలను ప్రక్షాళన చేస్తాను అని శ్రీనివాస వర్మ(బి.జే.పి) అన్నారు.పాక సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రజలు రెండు లక్షల మెజారిటీ తో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు.ప్రచార మాధ్యమాలు ద్వారా వున్న తక్కువ సమయంలో మా పై ప్రేమ ను చూపిన వారికి పార్టీ తరపున పేరు పేరునా కృతజ్ఞతలు. అభ్యర్థుల ఎంపికలో వర్గ విభేదాలు లేకుండా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి వర్మ పట్ల చూపిన నిబద్ధత అభినందనీయం.బండారు మాధవ నాయుడు రాష్ట్రంలో ఉన్మాద పరిపాలను అంతమొం దించేందుకు ప్రజలు కూటమికి పట్టం కట్టి రాక్షస పరిపాలనపై తిరుగుబాటు చేసి కూటమికి విజయం అందిం చారు. శ్రీనివాస వర్మ కు వున్న నిబద్ధతకు అధిష్టానం ఇచ్చిన బాధ్యతను విజయ వంతంగా చేశారు.సుభాష్ రాజు మాట్లాడుతూ నరసా పురం పార్లమెంట్ ప్రజలకు ఇచ్చిన హామీలను నరసాపురం రైల్వే లైన్, వశిష్ఠ వారధి పూర్తి చేస్తామని చెప్పారు. కబర్ధి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వర్మ రాజకీయాలలో అనుభవజ్ఞులు అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**-ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు**



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి నియోజకవర్గం లోని గ్రామ గ్రామాన ఎమ్మెల్యే జన్మదినవేడుకలనుకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు గంగాధర క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.క్యాంపు కార్యాలయంలో 30 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు.శుభమస్తు ఫంక్షన్ హాల్లోనాయకులు,కార్యకర్తలు, ప్రజలకుభోజనం ఏర్పాటు చేశారు. క్యాంపు కార్యాలయంతో పాటు చొప్పదండి నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.తన జన్మదినం సందర్భంగా బొకేలు శాలువాలు తీసుకురావద్దని ఎమ్మెల్యే సూచన మేరకు నాయకులు కార్యకర్తలు నోట్ బుక్స్, పెన్నులు తీసుకువచ్చి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేస్తామని తెలిపారు.తన జన్మదినం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

విజేత
గురువారం జూన్ 6,2024



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION



# సిద్ధిపేటలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది




అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

బిఆర్ఎస్ ప్రజల తీర్పును గౌరవించడం కాదు. చేసిన తప్పులను క్షమించమని కోరాలి.పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభావం చూపలేకపోయింది

వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

మరో పదేళ్లు రేవంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది.గత 33 ఏళ్లుగా ఎన్నడులేని విధంగా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తున్నదని పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గ్రాఫ్ పెరిగినట్లు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు అసెంబ్లీ సీట్లను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేస్తుందని అన్నారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ వైపు ప్రజలు మొగ్గుచూపలేదని అన్నారు. వెంకట్రాంరెడ్డి రెడ్డి వర్గానికి చెందిన వారని మెదక్ జిల్లాలో వెల్మకు సంబంధించిన వారే ఉండాలని దురుద్దేశంతో సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బిజెపికి మద్దతు తెలిపారని అన్నారు. అందుకే పార్లమెంట్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కు చెందిన ఓట్లన్నీ బిజెపికి పడ్డాయని దానివల్లే బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపొందారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో బిఆర్ఎస్ బిజెపి ఒకటేనని స్పష్టంగా తేలిపోయిందని అన్నారు. పైగా ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెప్పుకోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా తన తప్పును క్షమించాలని ప్రజలను కోరాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఏలాంటి ప్రభావం చూపలేకపోయిందని అన్నారు. సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం లో ఇటీవల ఇతర పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వారు ఇతర పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన వారి ప్రభావం ఏ మాత్రం కనిపించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి గత పార్లమెంట్ ఎన్నికల్లో ఏ విధంగా ఓట్లు పడ్డాయో అంతే మెజార్టీ వచ్చింది తప్ప కొత్తగా వచ్చింది ఏమీ లేదని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూశారని మతం పేరుతో వచ్చిన బిజెపి నైతికంగా ఓడిపోయిందని అన్నారు. బిజెపి పార్టీకి ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఓట్లు పడలేదని వారంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు నాయకులు కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పనిచేసి సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేలా అందరం కృషి చేద్దామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికల వరకు నిర్విరామంగా కృషి చేసిన నాయకులు కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ మరో పదైళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందరం పనిచేద్దామని అన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను సీఎం రేవంత్ రెడ్డి గుర్తిస్తారని ఎవరు అధైర్య పడవవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కూడా కసరత్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా కైవసం చేసుకోలేదని ఆ కారు ఇక షెడ్డుకు పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. టిఆర్ఎస్ గా ఉన్న పార్టీని బిఆర్ఎస్ గా మార్చి దేశంలో ప్రధానమంత్రి అవుతానన్న కేసీఆర్ ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గ్యాదరి మధు. మైనార్టీ జిల్లా అధ్యక్షులు మజర్మాలిక్ పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశద్. నాజ్జు అయ్యూబ్. ఫేయాజ్ అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎన్డీఏ కూటమి అఖండ విజయం..బిజెపి సంబరాలు

అక్షర విజేత ఎర్రుపాలెం:

బిజెపి అఖండ విజయంతో ముచ్చటగా మూడోసారి ప్రధానిగ పగ్గాలు చేపట్టనున్న నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు. బుధవారం ఎర్రుపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో బిజెపి మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 8న ఢిల్లీలో కర్తవ్యపద్ లో నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఆనందోత్సవాల నడుమ జరగనున్నట్లు ఆయన ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి పాలిత సీఎం తో పాటు ఎన్డీఏ కూటమి నేతలు హాజరుకానున్నారు. కూటమిలో ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీలకపాత్ర వహించినట్లు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తమ పార్టీ ఫలితాలు సంతృప్తినిచ్చిందన్నారు.బిజెపి కూటమికి ఇంతటిఘన విజయం చేకూర్చిన ప్రేక్షక దేవుళ్లకు ఎర్రుపాలెం మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు,బిజెపి నాయకులు కత్తి రవి తదితరులు పాల్గొన్నారు ప్రేక్షక దేవుళ్లకు ఎర్రుపాలెం మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు,బిజెపి నాయకులు కత్తి రవి తదితరులు పాల్గొన్నారు

# కూటమి గెలుపుతో నూతన ఉత్సాహం మెంటే పార్ధసారధి.




అక్షరవిజేత,భీమవరం:

దేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కుటమి విజయం పట్ల భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారథి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ జగన్ తన అరాచక పాలనతో హింస కక్ష రాజకీయాలు చేయడంతో రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని భీమవరంలో పులపర్తి రామాంజనేయులు కూటమి గెలుపుతో కార్యకర్తలు నాయకులలో నూతన ఉత్సాహం నెలకొందని కూటమి అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.టిడిపి అంగన్వాడి డ్వాక్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రానికి రాజధాని లేకుండా పోలవరం నిర్వీర్యంచేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం వల్లనే కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ అందించారన్నారు.రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి వచ్చిన జగన్ పాలనలో దాడులు దారుణాలు హత్యా రాజకీయాలు చూసామని రానున్న రోజులలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేయనున్నారని తెలిపారు.టిడిపి సీనియర్ నాయకుడు మద్దుల రాము మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అఖండ విజయానికి సహకరించిన రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి రాష్ట్ర కార్యదర్శిలు కోళ్ళ నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ మరియు కుటమి మిత్ర నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ టిడిపి నాయకులు గనిరెడ్డి త్రినాథ్ గునుపూటి తిరుపాల్ ఎద్దు ఏసుపాదం ఎండి నౌషాద్ మైలాబత్తుల ఐజాక్ బాబు సయ్యద్ నసీమబేగం మాదాసు కనకదుర్గ ఎండి షబీనా గంధం రాధ గంటా త్రిమూర్తులు కోళ్ల నాగబాబు చల్లబోయిన సుబ్బారావు పాల శ్రీరామదాసు చల్లబోయిన గోవింద్ విజ్జురోతు రాఘవులు బొక్క సూరిబాబు కొండ్రు శ్రీనివాస్ నీలాతి రమేష్ మాంతి గణపతి జంపన ధనరాజు మల్లువలస రాము నేదునూరి గంగాధర్ దొంగ వెంకటేశ్వరరావు కోరిపల్లి శ్రీనివాస్ చౌదరి చోడిశెట్టి నారాయణస్వామి కొల్లిపాకుల దుర్గాప్రసాద్ చించినాడ ప్రసాద్ బండిరెడ్డి వెంకన్న నక్క బాపన్న పడమట నరసింహమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వివాహ రెసెప్షన్ మహోత్సవంలో పాల్గొన్న వివిధ పార్టీల సీనియర్ నాయకులు

అక్షర విజేత చిన్నంబావి



చిన్నంబావి మండల పరిధిలోని కోప్పునూర్ గ్రామానికి చెందిన మిదుతూరు భాషా కుమారుడు మహమ్మద్ దర్వేస్ పాషా ఆహ్వానం మేరకు రాత్రి కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ పంక్షన్ హల్లో జరిగిన మహమ్మద్ దర్వేష్ పాషా గారి వివాహ రెసెప్షన్ మహొత్సవంలో పాల్గొన్న వివిధ పార్టీల సీనియర్ నాయకులు,జంగ బిచుపల్లి యాదవ్,బడికెల బాలు యాదవ్,నంది రాజేశ్వరరెడ్డి,బన్నూర్ ఆనంద్ యాదవ్,వడ్డెమాన్ బిచ్చన్న,వెల్డింగ్ సయ్యద్,అజీజ్ పాషా,వడ్డెమాన్ విష్ణువర్మ,కత్తి వెంకటస్వామి,నటరాజ్,వడ్డెమాన్ బాలకృష్ణ,కత్తి శంకర్,కంది నరసింహ,బూర్గుల వెంకటస్వామి,బూర్గుల శివ,జంగ ఆంజనేయులు,వడ్డెమాన్ రాజు,కత్తి నాగస్వామి,వడ్డెమాన్ వెంకటేష్,వడ్డెమాన్ లక్ష్మన్,తగరం బాలవర్ధన్,షార్పదిన్,పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరయ్య,అక్తర్ పాషా తదితరులు ఉన్నారు.

# పర్యావరణన్ని పరిరక్షించాలి

అక్షర విజేత పిట్లం.




ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సందర్భంగా చెట్లు నాటుతూ అవగాహన కార్యక్రమం కల్పించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఆర్ డి ఎన్జీవో మరియు ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో పిట్లం మండలంలోని ఖంబాపూర్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పర్యావరణంలో కలుగుతున్న మార్పులు , వాతావరణ మార్పులు ,నెల నీరు గాలి కాలుష్యాలను %ు%తగ్గించుటకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటలని, ప్లాస్టిక్ %ఁ% టైర్ లాంటి వస్తువులు కాల్చకూడదు అని , పర్యావరణాన్ని పరిరక్షించాలని, భూమిని పునరుద్ధరణ చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో పెరుమల్ల కుంట వద్ద 50 మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శివకుమార్ , టి ఎ తుకారాం సార్, ఎఫ్ ఏ కేశయ్య మరియు సి ఆర్ డి సంస్థ ప్రతినిధులు జైల్ సింగ్, శిల్ప మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు నిరంతరం సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉండాలి





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల అనంతరం జిల్లా లో నాలుగు నియోజకవర్గాల కు సంబంధించి వి వి ప్యాట్ లను స్తానిక తహసీల్దారు కార్యాలయం స్ట్రాంగ్ రూమ్ నందు బద్రపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారము జిల్లా ఎస్పి కోటి రెడ్డితో కలిసి ఇ వి ఏం లను బద్రపరచిన ఏ ఏం సి గోడౌన్. తహసిల్దార్ కార్యాలయ స్ట్రాంగ్ రూమ్లను పరిశీలించారు . ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయిన సందర్భంగా వికారాబాదు, కోడంగల్ , పరిగి, తాండూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిర్వహణకు ఉపయోగించిన ఈ.వి.యం లు,కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లను ఏ ఏం సి గోడౌన్ నందు బద్రపరచడం జరిగిందన్నారు. సంబంధిత రిజిష్టర్ లలో సంతకాలు చేశారు . నిరంతర సి సి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాడ్ పి సిఇ ఓ సుదీర్, ఆర్ డి ఓ వాసుచంద్ర , తహసిల్దార్ లక్ష్మినారాయణ ఎన్నికల సిబంది తదితరులు ఉన్నారు.

# మహమ్మద్ దర్వేష్ పాషా వివాహ రెసెప్షన్ మహొత్సవంలో పాల్గొన్న వివిధ పార్టీల సీనియర్ నాయకులు



అక్షర విజేత చిన్నంబావి

చిన్నంబావి మండల పరిధిలోని కోప్పునూర్ గ్రామానికి చెందిన మిదుతూరు భాషా కుమారుడు మహమ్మద్ దర్వేస్ పాషా ఆహ్వానం మేరకు రాత్రి కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ పంక్షన్ హల్లో జరిగిన మహమ్మద్ దర్వేష్ పాషా గారి వివాహ రెసెప్షన్ మహొత్సవంలో పాల్గొన్న వివిధ పార్టీల సీనియర్ నాయకులు,జంగ బిచుపల్లి యాదవ్,బడికెల బాలు యాదవ్,నంది రాజేశ్వరరెడ్డి,బన్నూర్ ఆనంద్ యాదవ్,వడ్డెమాన్ బిచ్చన్న,వెల్డింగ్ సయ్యద్,అజీజ్ పాషా,వడ్డెమాన్ విష్ణువర్మ,కత్తి వెంకటస్వామి,నటరాజ్,వడ్డెమాన్ బాలకృష్ణ,కత్తి శంకర్,కంది నరసింహ,బూర్గుల వెంకటస్వామి,బూర్గుల శివ,జంగ ఆంజనేయులు,వడ్డెమాన్ రాజు,కత్తి నాగస్వామి,వడ్డెమాన్ వెంకటేష్,వడ్డెమాన్ లక్ష్మన్,తగరం బాలవర్ధన్,షార్పదిన్,పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరయ్య,అక్తర్ పాషా తదితరులు ఉన్నారు.

# మొక్కల నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్ర లో పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరు మొక్కల నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, బొగ్గుల వెంకటేశ్వర రెడ్డి, నందిగామ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## యుఎస్ఏ సమావేశానికి జిజిహెచ్ వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : యుఎస్ఏ లో నిర్వహించిన ఈసిఎస్ సమావేశంలో భారత దేశం తరపున పాల్గొన్న ఏకైక వైద్యురాలు, సీనియర్ రెసిడెంట్ పథాలజీ విభాగం, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ కి చెందిన డాక్టర్ ఉమాదేవి ఇటీవల యూఎస్ఏ లో షాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియాలో జరిగిన 245వ ఈసిఎస్ సమావేశంలో భారత దేశం తరపున పాల్గొని ఒక వినూత్న అంశంపై అంతర్జాతీయ నిపుణులతో చర్చించి, తన పరిశోధనపై రెండు మౌఖిక పత్రాలను సమర్పించారు. ఆమె వీసా దరఖాస్తు, కాన్ఫరెన్స్ రిజిస్ట్రేషన్, ప్రయాణ ఖర్చులు 2 లక్షలను భారత ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలోని సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ సంస్థ ద్వారా నిధులు సమకూర్చబడ్డాయి. డాక్టర్ ఉమాదేవిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వీవీ రావు, డాక్టర్ ఇమ్రాన్, పథాలజీ విభాగాధిపతి అభినందించి సత్కరించారు. ఆమె భవిష్యత్ లో మరెన్నో విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఉచిత స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ ఉమామహేశ్వర కల్యాణమండపంలో వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత స్కూల్ బాగ్స్, పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. పేద ఆర్యవైశ్య విద్యార్థులకు నర్సరీ నుండి డిగ్రీ విద్యార్థులకు వారి స్టాండర్డ్ (తరగతి) ప్రకారం పుస్తకాలతో పాటు 130 స్కూల్ బ్యాగ్‌లను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాందేవ్ వాడ సంఘం అధ్యక్షుడు లభిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రిటైర్డ్ గెజిటెడ్ ఉపాధ్యాయుడు సింధూర మాణిక్యం గుప్తా, గూడెపు సాయిప్రసాద్, మాటూరి లక్ష్మణ్, బచ్చు సాయి కృష్ణ, నంగునూరి నితిన్ కుమార్, కాపర్తి భారత్, ఆర్య వైశ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కలిసి పని చేశాయి -రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కలిసి పని చేశాయని, అందుకే కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి ఓటమి పాలయ్యారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని రూరల్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్నా క్రేజ్ ను చూసి ఎక్కడ ఓడిపోతమోనని బయపడి ఆ రెండు పార్టీలు రహస్య చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తూ వారి దోస్తీని కొనసాగిస్తూ వస్తున్నారని అన్నారు. ఇందుకు నిదర్శనమే పెద్దనోట్ల రద్దు విషయంలో బిజేపి పార్టీకి బీఆర్ఎస్ మద్దతు పలకడం, అలాగే మోడీ తిసుకవచిన అనేక చట్టాలకు బహిరంగంగా గాను, తెరవెనుక మద్దతు పలికారని ఆయన అన్నారు. గత 5ఏళ్లుగా ఎంపి గా ఉన్నా అరవింద్ పసుపు బోర్డ్ పేరు చెప్పి మాయమాటలు చేసారు తప్ప ఎలాంటి అబివృద్ధి చెయ్యలేరని అన్నారు. ఇక ఈ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి కి గట్టి పోటి నిచ్చామన్నారు. అందుకే ఆ పార్టీకి సరిసమానంగా రాష్ట్రంలో ఎనిమిది స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎంపి లుగా గెలిచారన్నారు. ఈ సమావేశ0లో జిల్లా కిసాన్ ఖేత్ అద్యక్షులు ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు శేఖర్ గౌడ్, రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అందర్నీ చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యం



అక్షర విజేత సిద్దిపేట

సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైము గౌట్ ఇన్ నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి బుధవారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఆదేశాల మేరకు (సైబర్ జాగృకత దివాస్) కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట చెన్నై షాపింగ్ మాల్ లో షాపింగ్ యజమానికి పనిచేసే సిబ్బందికి సైబర్ నేరగాళ్ళు పాల్పడే ఆర్థిక నేరాలు మరియు ఆర్థికేతరా నేరాలపై అవగాహనా కల్పించిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ శేఖర్ ఈ కార్యక్రమంలో ఇరువురు అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు ఓటీపీ ఫ్రాడ్స్, బయోమెట్రిక్, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, నకిలీ వెబ్ సైట్స్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైము గౌట్ ఇన్ , సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా హెచటిటిపిస్. సైబర్ క్రైము గౌట్ ఇన్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.

క్రింది సూచనలు పాటించండి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా జాగ్రత్తగా ఉండండి.మీ యొక్క క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని.క్రెడిట్ కార్డు లిమిట్ ఎన్ హన్స్మెంట్ మెసేజ్ లేదా కాల్ వస్తే నమ్మకండి. మెసేజ్ లో ఉండే లింక్స్ క్లిక్ చెయ్యకండి, చేస్తే సైబర్ మోసగాళ్ళు ఆ లింక్ ద్వారా మీ యొక్క క్రెడిట్ వివరాలు సేకరించి మీ డబ్బులు కాజేస్తారు.

నమ్మదగిన వెబ్సైట్ నుండి మాత్రమే షాపింగ్ చెయ్యండి. ఆన్లైన్ లో తక్కువ ధర కి వస్తున్నాయి అని కొనుగోలు చెయ్యటానికి మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు తెలియజేసి సైబర్ మోసాలకు గురి కాకండి.క్రెడిట్/డెబిట్ కార్డు చేసేటపుడు పిన్ ని ఎవరికీ తెలియజేయకండి, మీరే పిన్ ని ఎంటర్ చెయ్యండి.క్రెడిట్/డెబిట్ కార్డు మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి. కార్డు వివరాలు, పిన్ మరియు ఓటిపి ని ఎవరికీ తెలియజేయకండి.సైబర్ నేరగాళ్లు కొన్ని మెసేజ్లు పంపుతూ అందులో పేర్కొన్న టాస్క్ పూర్తి చేస్తే డబ్బులు మీ ఖాతాలో వేస్తామని చెప్పి మోసాలు చేస్తున్నారు.ఇన్స్టాగ్రామ్ ఖాతా లను ఫాలో అవుతూ, వాటిని ఓపెన్ చేసి స్క్రీన్ షాట్ తీసి పంపితే డబ్బులు పంపుతామంటారు.యూ ట్యూబ్ వీడియోలకు లైక్ కొడితే మీ ఖాతాలో డబ్బులు వేస్తామని నమ్మబలుకుతారు 2 హొటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చినందుకు డబ్బులు ఇస్తామని చెబుతుంటారు.

సినిమా రివ్యూలకు రేటింగ్ ఇస్తే మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తామని టాస్క్ ఇస్తారు.ఆన్లైన్లో సైబర్ మోసాలు పెరుగుతున్నందున వీలైనంత వరకు అనుమానాస్పద మెసేజ్లోని లింక్లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు.

అడ్డగోలు లాభాలు ఇస్తామని ఊదరగొడుతున్నారంటే అది కచ్చితంగా సైబర్ మోసమని గ్రహించాలి.వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు అడుగుతున్నట్టు గమనిస్తే జాగ్రత్తపడాలి..అపరిచిత వ్యక్తులు ఆన్లైన్లో మనకు పంపే మెసేజ్ లను నమ్మవద్దు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీకు క్యూ ఆర్ కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయి అని చెప్తే నమ్మకండి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపీఐ పిన్ ఎంటర్ చేస్తున్నారు అంటే మీరు డబ్బులు పంపిస్తున్నారని అర్థం. మీకు డబ్బులు రావటానికి యూపీఐ పిన్ ఎంటర్ చెయ్యవలసిన అవసరం లేదని గుర్తుంచుకోండి.

అనుమానాస్పద లింక్స్ పై క్లిక్ చేసి మీ బ్యాంకు వివరాలు తెలియజేయకండి. కస్టమర్ కేర్ సంస్థ వారు ఫోన్ ద్వార గాని మెసేజ్ ద్వార గాని మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ని అడగరని గుర్తుంచుకోండి.అపరిచిత వ్యక్తులు మాటలు నమ్మి ఎలాంటి యాప్స్ ని మీ ఫోన్ నందు ఇన్స్టాల్ చెయ్యకండి. అలాంటి యాప్స్ ఉపయోగించి మీ యొక్క బ్యాంకు వివరాలు సేకరించి, మీ డబ్బులు కాజేస్తారు.

కస్టమర్ కేర్ నెంబర్లను సంబంధిత వెబ్ సైట్/ యాప్ నుండి మాత్రమే తీసుకోండి. గూగుల్ నందు వెతికి, నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లకి కాల్ చేసి వాళ్ళు చెప్పింది చేసి మోసపోకండి.

## క్రికెట్ ఆడుతూ యువకుని మృతి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన నగరంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బుధవారం నగరంలోని గౌతమ్ నగర్ కు చెందిన విజయ్(30) క్రికెట్ ఆడుతూ ఒక్కసారిగా కుప్ప కులాడు. వివరాల్లోకి వెళ్లితే మృతుడు విజయ్ ఉదయం సరదాగా స్నేహితులతో కలిసి నగరంలోని వినాయక్ నగర్ లో గల అమ్మ వెంచర్ లో క్రీకెట్ అడడానికి వెళ్ళాడు. అక్కడ క్రికెట్ ఆడుతూ ఒక్కసారిగా కుప్ప కూలడంతో స్నేహితులు హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. దీంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## లోకసభ ఎన్నికల కౌటింగ్ ప్రక్రియ ముగిసినందున ఈవీఎం మిషన్లు ఈవీఎం గోదాం లో భద్రపరిచే ప్రక్రియ





అక్షర విజేత సిద్దిపేట

బదవారం కలెక్టరేట్ ప్రక్కన గల ఈవీఎం గోదాం ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మను చౌదరి సందర్శించారు. లోకసభ ఎన్నికల కౌటింగ్ ప్రక్రియ ముగిసినందున ఈవీఎం మిషన్లు ఈవీఎం గోదాం లో భద్రపరిచే ప్రక్రియ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈవిఎం మిషన్లు పూర్తిగా నియోజకవర్గాల వారిగా ఎర్పాటు చేసిన గోదాంలోని స్ట్రాంగ్ రూంలో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. సిసి కెమెరా పుటెజి ఎల్లప్పుడూ పనిచేసేలా చెక్ చేసుకోవాలి. గోదాం చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలిస్ అధికారులకు తెలిపారు.కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, ఎలక్షన్ సుపరిండేంట్ మదుసుదన్ ఉన్నారు

## ఎన్డీఏ కూటమి అఖండ విజయం..బిజెపి సంబరాలు



అక్షర విజేత ఎర్రుపాలెం:

బిజెపి అఖండ విజయంతో ముచ్చటగా మూడోసారి ప్రధానిగ పగ్గాలు చేపట్టనున్న నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు. బుధవారం ఎర్రుపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో బిజెపి మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 8న ఢిల్లీలో కర్తవ్యపద్ లో నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఆనందోత్సవాల నడుమ జరగనున్నట్లు ఆయన ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి పాలిత సీఎం తో పాటు ఎన్డీఏ కూటమి నేతలు హాజరుకానున్నారు. కూటమిలో ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీలకపాత్ర వహించినట్లు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తమ పార్టీ ఫలితాలు సంతృప్తినిచ్చిందన్నారు.బిజెపి కూటమికి ఇంతటిఘన విజయం చేకూర్చిన ప్రేక్షక దేవుళ్లకు ఎర్రుపాలెం మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు,బిజెపి నాయకులు కత్తి రవి తదితరులు పాల్గొన్నారు

## ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఫెర్టిలైజర్ షాప్లను కాగజ్ నగర్ టౌన్ టౌన్ సీఐ శంకరయ్య, వ్యవసాయ అధికారులతో కలిసి పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అమాయక రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు, పోలీసులు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూన్ 6,2024

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తేర లేపింది -ఎంపీ ధర్మపురి అరవింద్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తేర లేపిందని, అయిన తాను భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందడం జరిగిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ మీద, నా మీద నమ్మకంతో నన్ను మరోసారి గెలిపించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా మరోసారి తనను ఆదరించిన నియోజకవర్గ రైతులకు కృతజ్ఞ్యతలు తెలియజేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర, మత రాజకీయాలు చేశారని, అయినా ప్రజలు తమ వైపే నిలిచారన్నారు. నా గెలుపుతో పసుపు రైతుల కల నెరవేరిందన్నారు. తప్పకుండా వారికి అండగా ఉంటానన్నారు. పసుపు బోర్డు తేవడం ద్వారా గ్రామాలలో పసుపు రైతులు తనకు మద్దతిచ్చారన్నారు. ఎంత కష్టమైనాప్పటికీ తాను ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతానని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే ప్రయత్నం కూడా చేస్తానని చెప్పారు.

**కుట్రలు చేసిన బోధన్ ఎమ్మెల్యే...**

బోధన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ ఎన్నికల్లో హుందాగా వ్యవహరించలేదని, కుట్రలు చేసారని, తన వయసుకు తగ్గట్లు ప్రవర్తించాలన్నారు. ఆయన ఒక రాజకీయ అవకాశ వాదీ అని మండిపడ్డారు. లిక్కర్ ఫ్యాక్టరీలు పెట్టి వ్యాపారం చేసే సుదర్శన్ రెడ్డికి షుగర్ ఫ్యాక్టరీ తెరవాలని సోయి లేదా అని ప్రశ్నించారు. సుదర్శన్ రెడ్డితో జిల్లా ప్రజలకు, బోధన్ నియోజక వర్గ ప్రజలకు నయా పైసా ఉపయోగం లేదన్నారు. స్వార్థానికి మరో పేరు సుదర్శన్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతగా చెలామణి అవుతున్న ఆయన ఆటలు ఇక సాగవని అన్నారు. తన మాట వినని అధికారులను, ప్రజలను బెదిరించటం ఇప్పటికైనా మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో డబ్బులు పంచినా ప్రజలు తిరస్కరించారన్నారు. క్రీడాకారులకు కనీసం మైదానం కూడా ఏర్పాటు చేయని సన్యాసి ఆయన అని అన్నారు. ప్రజా సమస్యలు ఇబ్బందులు మరిచితన వ్యాపారాలు మాత్రం బాగా పెంచుకున్నారని ఆరోపించారు. ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీకి భారంగా మారారనీ విమర్శించారు. జిల్లాను ఇండస్ట్రియల్ జిల్లాగా మార్చేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు సహకరించాలన్నారు. జిల్లాలో టూరిజం పెంపొందించేందుకు కలిసి పని చేద్దాం అని సూచించారు. ఇకపై తాను పార్లమెంటు ప్రజలు గర్వ పడేలా పని చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవటానికి కారణం బీజేపీయేనని పేర్కొన్నారు. మైనార్టీలకు వంత పాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఆలోచించాలన్నారు. మైనార్టీ జపం చేసిన కేసీఆర్ ను కాదని ముస్లింలు కాంగ్రెస్ కు ఓటేశారన్నారు. పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళతానన్నారు. కవిత తప్పు చేసి, జైలుకు వెల్లిందనీ, తప్పు చేసినట్లు రుజువైతే రేవంత్ కూడా జైలుకు వెళ్లటం ఖాయమన్నారు. పత్రికా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పల్లె గంగారెడ్డి, కార్పొరేటర్లు పంచ రెడ్డి ప్రవళిక, మల్లేష్ యాదవ్, ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు



అక్షర విజేత, మోర్తాడ్ : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ కు జరిగిన ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు ఏకమై నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డిని ఓడించారని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి ఆరోపించారు. వేల్పూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో, ప్రతి మండల కేంద్రంలో, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డికి, సునీల్ రెడ్డి నాయకత్వంలో అన్ని గ్రామాలలో, అన్నిమండల కేంద్రాల్లో, బాల్కొండ నియోజకవర్గానికి చెందిన అతిరథ మహారథులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సైతం ఎంతో కృషి చేశామని,ప్రజలు కూడఅందించిన ఆదరణను చూసి ఓర్వ లేక, బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటికి కావడం వల్ల బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓట్లు బీజేపీ పార్టీ అభ్యర్థికి గంప గుత్తగా వేశారని వారు ఆరోపించారు.మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి పాలు అయినప్పటికీ నైతిక విజయం మాత్రం కాంగ్రెస్ పార్టీదని వారు వ్యాఖ్యానించారు. వేల్పూరు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాజేందర్, రాజేశ్వర్, నరేందర్, నర్సయ్య, రమణ, చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# జనసేన పార్టీ విజయం ఓ చరిత్ర

### ప్రజల మనస్సులో పవన్‌కు సుస్థిర స్థానం..
### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



అక్షర విజేత చిలకలూరిపేట
రాష్ట్ర చరిత్రలో జనసేన పార్టీ కి ప్రజలు అందించిన విజయం సువర్ణ అక్షరాలతో లిఖించదగిదని, ఇందుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పడిన కష్టం ఆసామాన్యమైనదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రాష్ట్రంలో అనితరమైన విజయం సాధ్యం చేసుకున్న పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లోనూ హీరోగా మారారని వెల్లడించారు. ఎక్కడ నెగ్గాలో కాదు... ఎక్కడ తగ్గాలో నిజజీవితంలో పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై ఒక తారలా వెలుగొందారని కొనియాడారు. జగన్ ప్రభుత్వం ఎంతగా అణిచివేయాలని చూసినా, సమావేశాలకు సైతం అనుమతులు నిరాకరించినా సరైన వ్యూహరచన చేసి జనం మనసుల్లోనూ రాజకీయస్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని వెల్లడించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారాజ్యం సాధించిన 18 స్థానాల కన్నా అధిక సీట్లు గెలుచుకుని రాజకీయ వ్యూహకర్తగా నిలిచారన్నారు.

ప్రజల మనస్సులో పవన్‌కు సుస్థిర స్థానం...

ఎవరైనా ఓటమి పొందితే , పరాజయం పాలైతే కాడి పడవేసి, పలాయనం చిత్తగిస్తారని, కాని ఇందుకు భిన్నంగా పవన్ వ్యవహించారన్నారు. గతంలో ఓటమిని సైతం తట్టుకొని కొద్ది రోజుల్లోనే మళ్లీ పోరాటం ప్రారంభించి ఈ స్థాయి విజయాన్ని సాధించారని, పోటీ చేసిన 21 స్థానాలను కైవసం చేసుకున్నారని వెల్లడించారు. పదవి లేకున్నా పదేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో పవన్ ఉన్నారు కాబట్టే ఇంతటి విజయాన్ని ప్రజలు అందించారని పేర్కొన్నారు . ప్రజల నాడిని పట్టుకోవడంలో పవన్ సఫలీకృతులయ్యారని వెల్లడించారు. ప్రజా వ్యతిరేక ఓటు చీలకూడదన్న సంకల్పంతోనే గతంలోనే ఆ దిశగా ప్రయత్ని చేసి కూటమి ఏర్పాట్లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కూటమి విజయానికి, జనసేన పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, ఓటు వేసి విజయాన్ని చేకూర్చిన ప్రజలకు బాలాజి కృతజ్ఞతలు తెలిపారు.

## లాటరీ పద్ధతి ద్వారా అడ్మిషన్ చేపట్టుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి -ఎఐఎస్ఎ జిల్లా కార్యదర్శి జ్వాల





అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : కార్పొరేట్ పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ కోసం లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి సీట్లను కేటాయించడం అప్రజాస్వామ్యకమని ఏఐఎస్ఎ జిల్లా నాయకులు జ్వాలా పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు నోటీసులు ఇవ్వాలని డిఈఓ కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ల కోసం వెళ్లిన విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థికి ఆయా సబ్జెక్ట్ మీద ఎంట్రన్ టెస్ట్ (ప్రవేశపరీక్ష) పెట్టి అందులో నైపుణ్యం ఉన్నటువంటి విద్యార్థికి మాత్రమే అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని, నైపుణ్యంలేని విద్యార్థులకు ప్రతిభ చూపని విద్యార్థులకు అడ్మిషన్లు లేవంటూ, ఆ పాఠశాలలో ఒకవేళ అడ్మిషన్ తప్పనిసరిగా కావాలంటే కింది తరగతికీ ప్రవేశాలు ఇస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు తెగేసి చెప్పడం గమనర్హం. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థికి అడ్మిషన్లకు సంబంధించి ఎలాంటి ప్రవేశ పరీక్షలు నిర్వహించవద్దని విద్యాశాఖ చెప్పిన, విద్యాసంస్థలు వారి ఆదేశాలను బేకారపు చేస్తూ మా పాఠశాల మా ఇష్టం అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. అలాగే మరికొన్ని పాఠశాలలో అడ్మిషన్లకు వచ్చినటువంటి విద్యార్థుల పేర్లుతో ఒక లాటరీ పద్ధతి ద్వారా అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహిస్తూ విద్యార్థులని అయోమయానికి గురి చేస్తున్నారనీ ఆరోపించారు. విద్యా సంవత్సరం అడ్మిషన్లు పూర్తయ్యే వరకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన పడుతూనే ఉంటుంది. లాటరీ విధానం వల్ల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఉపయోగం లేకపోగా విద్యావ్యవస్థను దాని విలువలను దిగజార్చేరకంగా లాటరీ అనే పదమే సరి కాదని, కావున విద్యావ్యవస్థను విద్యార్థుల అదృష్టాన్ని బట్టి కాకుండా లక్ష్యాన్ని బట్టి నిర్దేశిస్తే బాగుంటుందని ఆమె అన్నారు. డిఈఓ ను కలసిన వారిలో జిల్లా అధ్యక్షురాలు మేఘన, జిల్లా ఉపాధ్యక్షురాలు సంజన, నగర అధ్యక్ష, కార్యదర్శులు హర్షిత, రుచిత తదితరులు పాల్గొన్నారు.

## చేపల లోడుతో వెళ్తున్నఆటో బోల్తా



అక్షర విజేత కొండపాక
ఇళ్లతకుంట మండలం కట్కూర్ గ్రామం నుండి చేపల లోడ్ తో హైదరాబాద్ వెళ్తున్న ఆటో లకుడారం శివారులో ఆటో టైర్ పగిలిపోవటం తో డివైడర్ ని డికొని రోడ్డు మీద పాల్టీ పడింది. ఆటోలో ఉన్న అజయ్ కుమార్ 35ఎడమ చేయి వీరిగి పొగ, సురేష్ 31, కు తీవ్ర గాయాలుఅయ్యాయి. ఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక "108" సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ మల్లేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి తీవ్రంగా గాయపడిన సురేష్ కు అక్కడే ప్రాథమిక చికిత్స చేసి చేయి విరిగిన అజయ్ నీ 108 లో ప్రాథమ చికిత్స చేస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## డాక్టర్ మల్లు రవి గెలుపు పై హర్షం వ్యక్తం చేసిన చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డాక్టర్ మల్లురవి గారిని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన చిన్నంబావి మండల ప్రజానీకానికి ఓటర్ల అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.గత అసెంబ్లీ ఎన్నికలలో గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారిని దాదాపు 30 వేల ఓట్ల మెజార్టీతో ప్రజలు ఆదరించి అభిమానించి గెలిపించారు.అదే పరంపరలో అభిమానాన్ని అంతకు రెండంతలు కష్టపడి అంతకన్నా ఒక పదివేల మెజార్టీతో దాదాపు 40 వేల మెజార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మల్లు రవి గారికి కొల్లాపూర్ తాలుకలలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి నాయకత్వంలో అత్యధిక మెజార్టీ వచ్చినందుకు కార్యకర్తలను అభినందిస్తున్నాం.దీన్నిబట్టి జూపల్లి గారి పైన ప్రజలకు ఉన్నటువంటి నమ్మకం దీని బట్టి మనకు అర్థమవుతున్నది వారి మంచి పరిపాలన శాంతి భద్రత పరిరక్షకుడు కాబట్టే ఇటువంటి నాయకుడు మనకు ఉండాలని అభిమానం తోని వారికి మళ్లీ వారి నాయకత్వంలో పార్లమెంటు ఎన్నికలలో ఇంత మెజార్టీ తీసుకురావడం జరిగినది.బిఆర్ఎస్ అభ్యర్థులు మాకు డిపాజిట్ కూడా రాదని పసిగట్టి వారి కార్యకర్తలకు వారి నాయకులకు బిజెపికి ఓటు వేయాలని చెప్పినట్లు మేము విశ్వసిస్తున్నాం అది వాస్తవం కూడా దీనిబట్టే బిజెపి స్థానాలు పెరిగినట్లు అర్థమవుతున్నది.లక్ష్మిపల్లిలో జరిగిన హత్యపై కృష్ణ ప్రసాద్ యాదవ్,మహేష్ యాదవ్ హత్య చేసి గ్రామంలో లేకుండా పారిపోయినట్టు తమరు చెప్పినారు.మీరు లక్ష్మిపల్లి గ్రామానికి వచ్చి విచారణ చేస్తే వాళ్లు ఊర్లో ఉన్నారా పారిపోయినరా తమరికి అర్థమవుతుంది.అనవసరంగా ఈ తప్పుడు సమాచారాన్ని మాట్లాడవద్దు శ్రీధర్ రెడ్డి బతికి ఉంటే రాజకీయంగా ఎదుర్కోలేరని రాజకీయ నాయకులు హత్య చేశారని అన్నారు.కానీ శ్రీధర్ రెడ్డి బతికి ఉన్నప్పుడే జరిగిన పార్లమెంటు ఎన్నికలలో నిన్న వచ్చిన ఫలితాలలో బిఆర్ఎస్ పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీకి లక్ష్మిపల్లి గ్రామంలో 201 ఓట్ల మెజార్టీ రావడం జరిగినది.హత్య కేసులోనైనా నేరస్తులను గుర్తించిన తర్వాతనే ఆ నేరస్తుల పేర్లు బయట పెట్టాలి కానీ మీరు ముందే పేర్లను కనబరుస్తూ వీరే హత్య చేశారని ఎలా చెప్పగలుగుతారు.ఇది తమరి స్థాయికి తగదని హెచ్చరిస్తున్నాం.గత పత్రిక విలేకరుల సమవేశంలో కూడా కృష్ణ ప్రసాద్ యాదవ్,నేరం రుజువైతే చిన్నంబావి దగ్గర ఉన్న చెట్టుకు ఉరి వేసుకోవడానికి కూడ వెనకాడనని చెప్పడం జరిగినది.ఆరోజు నుంచి ఈరోజు వరకు కూడా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనుచున్నాడు కానీ ఎక్కడికి పారిపోలేదు.రాజకీయ నాయకుడైన నిజం మాట్లాడి విలువలను పెంచుకోవాల్సిందిగా మనవి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెబ్బేటి రామచంద్ర రెడ్డి,జంగ బిచుపల్లి యాదవ్,పసుపుల రంజిత్ కుమార్,సురేందర్ సింగ్,మహాదేవ్ గౌడ్,పెబ్బేటి తేజారెడ్డి,వడ్డెమాన్ బిచ్చన్న,సుధాకర్ నాయుడు,ఆంజనేయులు,జ్యోతి గౌడ్,రవీందర్ గౌడ్,ప్రభు గౌడ్,వెంకటేష్,శేఖర్ యాదవ్,సురేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి కంటే శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ లు భూదర్ధి మహేందర్, జంగా శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నిమ్మ రమాకాంత్ రెడ్డి,శ్యామకూర చేంద్ర శేఖర్, కోయ్యడ శేఖర్, పిరాల రవీందర్, గంద్రోత్ రామన్న, పింగిళి రామన్న,నడిగొట్టు కిరణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీడిత వర్గాల పోరాట యోధుల స్ఫూర్తి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని రూపొందించాలి.



అక్షర విజేత: చిగురుమామిడి:
పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లా నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్మ సమాజ్ పార్టీ నమూనా చిత్రం ప్రతిపాదన చేస్తూ బుధవారం చిగురుమామిడి డిప్యూటీ తహసీల్దార్ పార్థసారథికి వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఉస్మానియా యూనివర్సిటీ, సర్వాయి పాపన్న గౌడ్, పండగ సాయన్న,సమ్మక్క సారలక్క ల చిత్రాలను రాష్ట్ర ప్రభుత్వ లోగోలో ఉంచాలని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల పోరాటయోధుల స్ఫూర్తిని చాటేలా రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించాలని దానికి విరుద్ధంగా రూపొందిస్తే ఊరుకునేది లేదని అన్నారు.వారి పోరాట స్ఫూర్తి తెలంగాణ భావితరాలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు.నమూనా చిత్రాన్ని ఆమోదించేంతవరకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ సభ్యులు జిల్లాల నవీన్, సురేష్, రాజ్ కుమార్ గణేష్ పాల్గొన్నారు.

## బండి సంజయ్ గెలుపు పట్ల చిగురుమామిడి లో బీజేపీ నేతల సంబరాలు



అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీ తో గెలిచిన సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు,నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణా సంచాలు, టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై భారీ మెజార్టీతో విజయం సాధించడం చాలా సంతోషం. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే చిగురుమామిడి మండలం లో కాంగ్రెస్ కంటే బీజేపీకి ఎక్కువ ఓట్లు రావడం ఇక్కడి ప్రజల గొప్పతనం అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో సారి బండి సంజయ్ కుమార్ కు ప్రతి ఒక్కరూ తమ అమూల్య మైన ఓట్లు వేసి భారీ మెజార్టీ ఇచ్చిన చిగురుమామిడి మండల ప్రజలకు,బీజేపీ అభిమానులకు,నాయకులు, కార్యకర్తలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు,దన్యవాదాలు తెలిపారు.ఎంపీ బండి సంజయ్ కుమార్ చిగురుమామిడి మండలానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో మండలాన్ని ముందుకు నడిపించాలని ఇందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి అందరు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,సిద్ధిపేట జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు బొమ్మగానీ సతీష్,ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,పడాల శ్రీనివాస్,బీజేపీ నాయకులు పోలోజు సంతోష్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ , పైడిపల్లి అంజయ్య,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దస్ సతీష్, నాయకులు బీమర లక్ష్మణ్,అధికార ప్రతినిధి గునుకుల మధుసూధన్ రెడ్డి,మండల కార్యదర్శి కంటే శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ లు భూదర్ధి మహేందర్, జంగా శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నిమ్మ రమాకాంత్ రెడ్డి,శ్యామకూర చేంద్ర శేఖర్, కోయ్యడ శేఖర్, పిరాల రవీందర్, గంద్రోత్ రామన్న, పింగిళి రామన్న,నడిగొట్టు కిరణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బండారు మహేష్



అక్షర విజేత గజ్వేల్ :-

గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల ఎస్సీ కాలనీలో ఎర్రవల్లి యాదమ్మ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న బండారు మహేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుమారుడు అయినటువంటి ఎర్రవల్లి అశోక్ కి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు గడ్డమీద ప్రశాంత్, యువమోర్చా నాయకులు బెండ సతీష్, శరత్, అభి, తదితరులు పాల్గొన్నారు.



## మూడోసారి ప్రమాణ స్వీకారం నరేంద్ర మోడీ



అక్షర విజేత కాప్రా

మూడవసారి దేశ ప్రధానిగా మోడీని ఆదరించినందుకు దేశ ప్రజానీకానికి ధన్యవాదాలు, ఈనెల 8వ తేదీన ప్రమాణం స్వీకారం చేస్తున్న నరేంద్ర మోడీ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు, భారతీయ జనతా పార్టీ దేశ రాజకీయ ముఖచిత్రంలో 1960 తర్వాత, ఒకే పార్టీకి మూడుసార్లు పట్టం కట్టడం ఇదే తొలిసారి, ఐదు సంవత్సరాలు వార్డు మెంబర్ చేస్తేనే గప్పాలు కొట్టే గొప్ప నాయకులు ఉన్న ఈ ప్రజాస్వామ్యదేశంలో జీవితంలో ఏనాడూ ప్రతిపక్ష పార్టీగా ఉండని గొప్ప పాలన దార్శానికుడు నరేంద్ర మోడీ, ఎన్డీఏ భాగస్వామి పక్షాలకు ఇంత అఖండ మెజార్టీ ఇచ్చిన దేశ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపికి సొంతంగా 8 పార్లమెంట్ స్థానాలు సాధించడం చారిత్రాత్మకమైనది.వారందరికీ హార్దిక శుభాకాంక్షలు.పార్లమెంట్ పరిధిలోని మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గంలో భారీ మెజారిటీ ఓట్లు సాధించడం చాలా గొప్ప విషయం, మేడ్చల్ రూరల్ నియోజకవర్గంలో ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీ, నేడు ప్రతీ ఏరియాలో ప్రతీ గ్రామ గ్రామాన ప్రతీ మున్సిపల్, కార్పొరేషన్ లలో అశేషమైన ఓటు బ్యాంకును సాధించి రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెమటలు పట్టించింది, దీనంతటికీ ప్రధాన కారణం బూత్ స్థాయిలో జెండా మోసిన కార్యకర్తలు, అన్నం తిన్న, అటుకులు బుక్కిన, అహర్నిశలు కాషాయపు జెండా కోసం, పని చేసిన ప్రతి కార్యకర్త సోదరునికి, సోదరికి, భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున నా హృదయపూర్వక ధన్యవాదాలు ఎన్నికల కార్య క్షేత్రంలో మన పోరాటం భవిష్యత్తు విజయానికి బాటలు, ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త 100 ఓటర్లతో సమానమని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిరూపించారు, నాయకులు , కార్యకర్తల శ్రమ ఫలితం రాబోయే మున్సిపల్, కార్పొరేషన్, మండలాల గ్రామాల స్థానిక మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలల్లో, బిజెపి మన నియోజకవర్గంలో సంచలనాత్మక విజయాలు నమోదు చేయబోతుంది, కాషాయపు జెండా ఎగిరే రోజు అతి తొందరలోనే ఉంది,

జైహింద్,

## కాంగ్రెస్ పార్టీ నాయకుల తో రివ్యూ సమావేశం జుక్కల్ ఎం ఎల్ ఏ తోట లక్ష్మి కాంతారావు

అక్షర విజేత పిట్లం.

కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో నిర్వహించిన రివ్యూ సమావేశం పిట్లం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జుక్కల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గారు భారీ మెజారిటీ సాధించడంలో జుక్కల్ నియోజకవర్గం క్రియాశీలక పాత్ర పోషించందని ప్రశంసించారు.. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు చేసిన కృషిని అభినందించారు..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇంతకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలపర్చుకోవాలని దిశానిర్దేశం చేశారు..పార్టీ కోసం కష్టపడే ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు..

## చేవెళ్ల లోక్ సభ స్థానం నుంచి భారీ మెజారిటీతో గెలుపొందిన శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్



అక్షర విజేత, తాండూరు

వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ – ఆయనతో పాటు జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ – ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు పి. నర్సింలు మాదిగ తదితరులు ఉన్నారు....

చేవెళ్ల పార్లమెంట్ లో బిజెపి గెలుపు కై శ్రమించిన వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు... ఈ గెలుపు మనందరి గెలుపు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. ఈ సందర్భంగా బుధవారం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ లో బిజెపి గెలుపు కోసం శ్రమించి గడప గడపకు బిజెపి నీ ప్రచారం చేసిన ఎమ్మార్పీఎస్ తాండూర్ .పరిగి. వికారాబాద్. నాయకులకు మరియు ముఖ్యంగా నా ప్రచారానికి వికారాబాద్ జిల్లాకు వచ్చి నాకు అండగా నిలిచిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి నా సంపూర్ణ సహాయ సహకారాలు వుంటాయని నేను మిలో ఒక్కని మనమంతా ఒక కుటుంబంలాగా శ్రమించటం ద్వారానే అత్యధిక మెజారిటీతో గెలుపు సాధ్యం అయ్యిందని ఆనందం వ్యక్తం చేశారు ఈ గెలుపు మనందరి గెలుపు గా భావిస్తున్న అని అన్నారు – మన బంధం ఇలానే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం నా ప్రయత్నం బిజెపి తరపున వంద శాతం ఉంటుందని తొందరలో హా కళ సాకారం కాబోతుందనీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి. కొడిగంటి మల్లికార్జున్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులకు తెలిపారు....

## మావోయిస్టుల పై ప్రజా ఆగ్రహం

**-మావోయిస్టులపై ప్రజా తిరుగుబాటు**

**-వేల సంఖ్యలో కదిలి వచ్చిన జనం - మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు**

**-అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మావోయిస్టులు అంటూ హోరెత్తిన నినాదాలు**






అక్షర విజేత వాజేడు

పోలీసులే లక్ష్యంగా అమర్చిన మందు పాతర పేలి ములుగు జిల్లా వాజేడు అయిన జగన్నాధపురం కు చెందిన ఇల్లెందుల ఏసు మృతి చెందిన విషయం విధితమే కాగా ఏజెన్సీ గ్రామ ప్రజలు ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇలా అన్యాయంగా అమాయక ప్రజల ప్రాణాలను తీస్తున్న మావోయిస్టులు ప్రజా ఆగ్రహానికి ప్రయత్నిస్తున్నారు.ఈ క్రమంలో ఏటూరునాగారం సబ్ డివిజన్ని వాజేడు వెంకటాపురం మంగపేట మండలాల ప్రజలు ఈ రోజు జగన్నాధపురం జంక్షన్ కు చేరుకొని మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించి మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలు మాట్లాడుతూ మావోయిస్టులు అడవుల్లో పెట్టిన మందు పాతరలకు అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులు ఇకనైనా ఈ మారణకాండను ఆపాలని ఇంకెన్నాళ్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారని అడవులు జీవనాధారంగా బ్రతికే నిరుపేద ఏజెన్సీ ప్రజల మందు పాతరలు పెట్టి నిర్దాక్షిణ్యంగా బలిగంటున్నారని ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నాం అని చెప్పే ఈ మావోయిస్టులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మారుమూల పల్లెల్లో పంటలు పండిస్తున్నారుపొలాల్లో అడవుల్లో మందు పాతరలు పెట్టి ప్రజల ప్రాణాలను మూగ జీవాల ప్రాణాలను తీస్తున్న గోడును వెళ్ళబుచ్చుకున్నారు.జగన్నాధపురం రహదారి అధ్యంతం మావోలకు వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తాయి. మావోయిస్టుల ఈ దుశ్చర్యకు పౌరహక్కుల సంఘాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు...

## మైత్రివనంలో వ్యభిచార గృహం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ త్రీ టౌన్ పోలీసుల దాడి

అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట పట్టణం మైత్రివనం హైదరాబాదు రోడ్డు పైన ఫస్ట్ ఫ్లోర్ లో ఒక ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటి యజమానురాలు ఒకవిటుడు, ఒక మహిళను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్, మరియు త్రీటౌన్ పోలీసులుబుధవారం రోజు సాయంత్రం సమయమున సిద్దిపేట పట్టణం మైత్రివనం హైదరాబాదు రోడ్డు ఫస్ట్ ఫ్లోర్ లో ఇంటిలో మహిళ సంద కవిత, తన ఇంటిలో వేరే ఆడవారిని తీసుకొని వచ్చి వ్యభిచారం చేయుచున్నదని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులు వెళ్లి దాడి చేసి నిందితుడు సంకోజు మహేష్,, మరియు ఒక మహిళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1470/- రూపాయలు 1 కండోమ్స్, 3 సెల్ ఫోన్స్, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని వ్యభిచార గృహ నిర్వాహకురాలు, మరియు విటుడు, విటురాలను పట్టుకోవడం జరిగింది. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో కానీ ఇతర ప్రదేశాలలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలు, జూదం, పేకాట, వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారమున్న, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445, 8712667446, 8712667447, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

%ళి19:24, 05/06/2024ి ం91 89782 27675: జుఅఎ



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూన్ 6,2024

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



సిద్దిపేట కొండపాక 5 మే (అక్షర విజేత) పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని కొండపాక ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు అన్నారు. కొండపాక గ్రామంలో జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొండపాకలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంచకపోవడంతో ప్రస్తుతం మనం వేసవి కాలంలో ఎంత ఇబ్బంది పడుతున్నామో అర్థమవుతుందని, పర్యావరణం పచ్చదనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. పూర్వకాలంలో ఆకులతో తయారుచేసిన విస్తార్ల లో భోజనం చేసేవారమని అప్పుడు ఆరోగ్యంగా ఉన్నామన్నారు. ప్లాస్టిక్ మయంతో అందరం అనారోగ్యం పాలవుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న పలువురు మహిళలు పాల్గొన్నారు.

# రఘునందన్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

## సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకులు పల్లె రమేష్ యాదవ్



అక్షర విజేత గజ్వేల్
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకులు పల్లె రమేష్ యాదవ్, కాలకల్ సర్పంచ్ నత్తి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు కనకయ్య,యువ మోర్చా మండల అధ్యక్షుడు కిట్టు యాదవ్, బూత్ అధ్యక్షుడు ఆనంద్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, ములుగు మండల బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ మధు, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ రితిరాజ్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సంవత్సరం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ "మన భూమి" అనే నినాదంతో "జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ రితిరాజ్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.
జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ". మన భవిష్యత్తు తరాల కోసం మన అందరం బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి భవిషత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని". ఈ థీమ్ అధోకరణం, కరువుతో పోరాడుతున్న దేశం కోసం భూమిని మొక్కలతో పునరుద్ధరణ చేయాలని కరువును తట్టుకోవడంపై దృష్టి పెట్టాలని చెప్పారు.
ఇది ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలను రక్షించడానికి, పునరుద్ధరించడానికి ప్రపంచ పిలుపు, ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి అవసరం అని జిల్లా ఎస్పీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఆర్ ఐ వెంకటేష్, గద్వాల్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, అర్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ల్యాండ్ గ్రాబింగ్ కు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేసిన సంగారెడ్డి జిల్లా పోలీసులు

**పోలీసుల అదుపులో పదిమంది నిందితులు: వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
సంగారెడ్డి జిల్లాలో అక్రమ ల్యాండ్ గ్రాంబింగ్ కు పాల్పడుతున్న ముఠాను సంగారెడ్డి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ తేదీ 26 .5 .2024 అందాజా 13.00 గంటల సమయంలో ఆత్రేయ స్మార్ట్ రియల్ కంపెనీ కార్మికులైన గణపతిరాజు శ్రావణ్ వర్మ, గట్టుముక్కల భరత వర్మ, పి అశోక్ రెడ్డి, పాష, వారి స్నేహితుడైన అఖిల్, పదిమంది కిరాయి మనుషులను మునిపల్లి మండల పరిధిలోని ఖమ్మం పల్లి పరిధిలోగల హైదరాబాద్ కు చెందిన పెండ్యాల హరినాథ్ బాబు సర్వేనెంబర్. 198, 251 లో గల భూమిలో అక్రమంగా ప్రవేశించి తల్వార్ ,కత్తులు, కట్టెలతో అక్కడున్న వారినీ, పనిచేస్తున్న వారిపై దౌర్జన్యం చేస్తూ, బూతు మాటలు తిడుతూ ,దాడి చేయడానికి ప్రయత్నించి, చంపుతామని బెదిరించి ,అక్కడి నుండి వెళ్లగొట్టి ,జెసిబిలా సాయంతో భూమి చుట్టూ వేసిన సుమారు 800 ఫెన్సింగ్ ,కడి లను డామేజ్ చేశారని, గాడిపర్తి రవీందర్ బాబు తండ్రి గాడిపడితే శ్రీరామ్ మూర్తి వయసు 38 సంవత్సరాలు కులం కమ్మ (%శీ.ఎ%) వృత్తి సైట్ ఇంజనీర్ నివాసం ఫ్లాట్ నెంబర్ 40 గోకుల్ వెంకటరమణ కాలనీ కూకట్పల్లి హైదరాబాద్ అనే అతను మునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 65/2024 %ఖ/ంవఎ.386, 447,427,504 తీ/ష 34 ఙూజ% ప్రకారం కేసు నమోదు చేసి న దర్యాప్తులో తేలింది ఏమిటంటే ఆత్రియా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్ ఆయన మంతెన రామకృష్ణ శ్రీనివాస్ వర్మ (ఎంఆర్ఎస్ వర్మ) తండ్రి మంతెన భీమా రాజు నివాసం ఫ్లాట్ నెంబర్ 227 రోడ్ నెంబర్ 2 బంజారాహిల్స్ హైదరాబాద్ పెండ్యాల హరినాథ్ బాబు గారికి మునిపల్లి మండల పరిధిలో 100 ఎకరాల భూమిని ఇప్పిస్తానని దాని డెవలప్మెంట్ పనులు చేస్తామని 30 కోట్ల రూపాయలు తీసుకున్నారని ఎస్పీ తెలిపారు. పెండ్యాల హరినాథ్ బాబు భూమిని రిజిస్టర్ చేసి ఇచ్చారని, అయితే పది ఎకరాల భూమిని రెండోసారి రిజిస్ట్రేషన్ చేశారని, ఈ విషయంలో పెండ్యాల హరినాథ్ బాబు మంతెన రామకృష్ణ శ్రీనివాస్ వర్మ చాలా సార్లు అడిగిన అతను పట్టించుకోలేదని ఈ భూమి విషయంలో వీరిద్దరి మధ్యన గొడవ లు నడుస్తున్న వచ్చాయని తెలిపారు. పెండ్యాల అరనాథ్ బాబుపై పగ పెంచుకొని ఎలాగైనా కిరాయి రౌడీలను పెట్టి అవసరమైతే ఈ భూమి వద్ద ఉన్నవారిపై దాడి చేసి మరల భూమి వద్దకు రాకుండా వెళ్లగొట్టాలని అనుకుని ఎంఆర్ఎఫ్ వర్మ తన వద్ద పనిచేస్తున్న గణపతిరాజు శ్రావణ్, భరత్, అశోక్ రెడ్డి, పాషలకు చెప్పగా అఖిల్ అందుకు సరేనని అంగీకరించారని తెలిపారు. తరువాత అఖిల్ అనే వ్యక్తి ఆన్లైన్లో జస్ట్ డయల్ లో ఉన్న ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి ఆనందరావు అనే వ్యక్తిని సంప్రదించి దగ్గరలో ఉన్న మూడువేల ఎకరాల భూమి విషయంలో గొడవలు ఉన్నాయని చెప్పారు అందుకుగాను 15 రోజుల కొరకు పదిమంది ఆయుధాలతో వచ్చే కిరాయి మనుషులు కావాలని మూడు లక్షల 50 వేలు మాట్లాడుకున్నానని తెలిపారు. ఇదే విషయాన్ని ఆనందరావు పప్పు సింగ్, వారితోపాటు 8 మందిని తీసుకొని పోయి తల్వార్లు, కత్తులు, కట్టెలు తీసుకొని ఒక తుఫాను వాహనంలో హైదరాబాద్లోని ఎర్రగడ్డ నుండి బయలుదేరి మునిపల్లి ,కంకోల్ టోల్ గేట్ దగ్గర శ్రావణ్ వర్మ, భరత్ వర్మ, అశోకు రెడ్డి, పాషాలను కలుసుకొని వారి భూమి వద్దకు చేరుకున్నారని తెలిపారు. అక్కడున్న కొంతమందిని, పనిచేస్తున్న వ్యక్తులను కత్తులు, కట్టెలతో బెదిరించి అవసరమైతే వారిని కొట్టి ఎవరైనా ఎదురుతిరిగితే చంపేయమని అఖిల్ అతని స్నేహితులు శ్రావణమా భరత్ వర్మ అశోక్ రెడ్డి భాషలు వివరించగా పప్పు సింగ్ అతని అనుచరులు అందరూ కలిసి తల్వార్, కత్తులు, కట్టెలతో వారందరినీ బెదిరించి వారందరిపై దాడి చేయటానికి ప్రయత్నించగా, అక్కడ పని చేస్తున్న వర్కర్స్ అందరు భయపడి అక్కడి నుండి పారిపోయారని, భూమి యజమానులు కూడా భయపడి పారిపోయరని తెలిపారు. భరత వర్మ , శ్రవణ్ వర్మ, అశోక్ రెడ్డి, పాషా జెసిబిలని తెప్పించి అక్కడి భూమి చుట్టూ ఫెన్సింగ్ ఎనిమిది వందల కడీలను విరగొట్టారని తెలిపారు. వారి దగ్గర నుండి నాలుగు సెల్ ఫోన్లు ఒక తుఫాన్ వాహనం ఏపీ. వి.6891 రంగులో గల జెసిబి నెంబర్ టీఎస్ 15 %ఖీ.జు% 92954 ఒక కత్తి, 5 జంబు కర్రలు స్వాధీనపరచుకొని నిందితులను 4.6.2024 నాడు 17 గంటలకు అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరు ఐపీఎస్ ఆదేశం అన్నారం సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, కొండాపురం ఇన్స్పెక్టర్ చంద్రయ్య, సదాశిపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, మునిపల్లి ఎస్సై సురేష్, సిబ్బంది అందరు కలిసి చక చక్యంగా వ్యవహరించి కిరాయి మనుషులను, ఎంఆర్ఎస్ వర్మ, దగ్గర పనిచేస్తున్న గణపతిరాజు కిరాయి మనుషులను ఏర్పాటు చేసిన ఆనందరావును అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ల్యాండ్ గ్రాఫిక్ పాల్పడిన ల్యాండ్ యజమానులకు బెదిరించిన కిరాయి మనుషులతో ల్యాండ్ లోకి అక్రమంగా ప్రవేశించిన దౌర్జన్యం చేసిన ప్రజాశాంతికి భంగం కలిగించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అవసరమైతే రౌడీషీట్స్ ఓపెన్ చేసి పీడియా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపారు.



# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



అక్షర విజేత పిట్లం
ఫర్టిలైజర్ షాపులలో విత్తనాల అమ్మకపు రిజిస్టర్ నమోదు తప్పనిసరిగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి బుధవారం నాడు నిర్వహించిన తనిఖీలో భాగంగా వారు మాట్లాడుతూ పర్టిలైజర్ షాపులలో కొన్నవారికి రిసిప్ట్ తప్పనిసరిగా ఇవ్వాలని రిజిస్టర్ నమోదు తప్పనిసరిగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఏ ఓ కిషన్ మరియు ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మొక్కలు పెంచండి భావితరాలకు నీడనివ్వండి**

**తాండూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ**

**గ్రీన్ చాలెంజ్ లో మొక్కలు నాటిన నేతలు, అధికారులు**



అక్షర విజేత,తాండూరు
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి మొక్కలు నాటుదాం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బుధవారం తాండూరు పట్టణం లోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఖాంజాపూర్ గేటు సమీపంలోని శ్రీశ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణం, మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ తాండూరు ఫారెస్టు ఆఫీసర్ శ్యాంసుందర్ రావుతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణంలో కలుగుతున్న మార్పులు. వాతావరణ మార్పులు .నేల నీరు గాలి కాలుష్యాలను. తగ్గించుకుంటూ ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని. ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని. పర్యావరణ ని రక్షించాలని భూమిని పునరుద్ధరణ చేయాలని భావితరాలకు పర్యావరణం పచ్చదనంగా ఉంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ఇందుకు అందరు బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ మొలక మాసపత్రిక ప్రతినిధి కేవీఎం వెంకట్. శ్రీరామకృష్ణ సేవా సమితి గౌరవాధ్యక్షులు గాజుల బస్వరాజ్, రిటైర్డ్ హెచ్ఎం బిచ్చప్ప, బీట్ ఆఫీసర్ మల్లయ్య, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లు ఫాతీమాభేగం, పుష్పలత, పద్మ, ఝాన్సి, సుజాత తదితరులు పాల్గొన్నారు

# సాయిబాబా ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**-అన్ని దానాలు కన్నా అన్నదానమే మహాభాగ్యం అందరికీ అన్న ప్రసాదం పంపించడం తో సంతోషపడుతున్నాం**

అక్షర విజేత, తాండూరు
తాండూర్ పట్టణానికి చెందిన ఆలంపల్లి కిరణ్ విద్యుత్ రూరల్ ఏఈ కార్యాలయం ముందు హైదరాబాద్ రోడ్డు మార్గంలో సాయిబాబా ట్రాన్స్పోర్ట్ నడిపిస్తున్నాడు బుధవారం తన స్నేహితులు నరసింహారెడ్డి శ్రీధర్ గౌడ్ రామ్ రెడ్డి రాజశేఖర్ పలువురు ఆధ్వర్యంలో సాయిబాబా ట్రాన్స్పోర్ట్ సహకారంతో రోడ్డు పక్కన వచ్చి పోయే వారందరికీ అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు అలంపల్లి కిరణ్ మాట్లాడుతూ అప్పుడప్పుడు అన్నదానం పంపించేస్తుంటామని కానీ ఈరోజు ఏకంగా 1200 మంది భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ముందు ముందు కూడా తన స్నేహితుల సహకారం తీసుకొని పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలంపల్లి కిరణ్ పేర్కొన్నాడు. ఆధ్వర్యంలో సాయిబాబా ట్రాన్స్పోర్ట్ సహకారంతో రోడ్డు పక్కన వచ్చి పోయే వారందరికీ అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు అలంపల్లి కిరణ్ మాట్లాడుతూ అప్పుడప్పుడు అన్నదానం పంపించేస్తుంటామని కానీ ఈరోజు ఏకంగా 1200 మంది భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ముందు ముందు కూడా తన స్నేహితుల సహకారం తీసుకొని పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలంపల్లి కిరణ్ పేర్కొన్నాడు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,